## గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ఉపాధి హామీ పథకం..



16లో.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 28, నవంబర్ 2024 16 పేజీలు


# ఓరుగల్లులో ఊపందుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం





## రియల్ సీన్ చేంజ్..! వరంగల్‌పై రియల్టర్ల చూపు..! ఇన్నాళ్లు వేరు.. ఇక వేరు..

2లో..



హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త:

ఓరుగల్లు రియల్ ఎస్టేట్ వ్యాపారం మళ్లీ ఊపందుకుంది. హైదరాబాద్ తర్వాత రాష్ట్రానికి రెండవ రాజధానిగా వరంగల్ ను అభివృద్ధి చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం, త్రినగరి అభివృద్ధికి వేల కోట్ల నిధులు మంజూరు చేయడంతో అందరి చూపు ఇప్పుడు ఓరుగల్లుపై పడింది. దీంతో ఇంతకాలం స్తబ్ధుగా ఉన్న రియల్ వ్యాపారం ఒక్కసారిగా ఊపందుకుంది. మామునూరు ఎయిర్‌పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్డు, మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం తెలపడం, గ్రీన్‌ఫీల్డ్ హైవేల నిర్మాణం శరవేగంగా జరుగుతుండడంతో రియల్ వ్యాపారులకు కలిసివచ్చే అంశాలు. దీంతో రాష్ట్ర నలుమూలలనుంచి వరంగల్ లో రియల్ వ్యాపారం చేసేందుకు ప్రముఖ కంపెనీలు సైతం పోటీపడుతున్నట్లు సమాచారం.

## మాతాశిశు ఆరోగ్యకేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



16లో..

వైద్యులు-సిబ్బంది సమయపాలన పాటించాలి : కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మాతా శిశు ఆరోగ్యకేంద్రం ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. బుధవారం జిల్లాలోని చంపక్‌హిల్స్ వద్దగల మాతా శిశు ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఆస్పత్రిలోని ఓపీ బ్లాక్‌ను పరిశీలించి ఓపీ సేవలను మరింతగా పెంచాలని తెలిపారు.

## ప్రజాపాలన ప్రజా విజయోత్సవాకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

ప్రజా ప్రభుత్వం పిలిచింది పేరుతో

అంతడుపుల నాగరాజు కళా బృందంచే ప్రత్యేక కార్యక్రమం

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



16లో..

## నేటి నుంచి ప్రజాపాలన విజయోత్సవాలు

వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద



16లో..

ప్రభాతవార్త, పోచమ్మ మైదాన్ కార్పోరేషన్ :

రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవ కార్యక్ర మాలు ఈ నెల 28, డిసెంబర్ 2 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. వరంగల్ నగరంలోని కాకతీయ మెడికల్ కళాశాల (కె ఎం సి) లోని ఎన్ ఆర్ ఐ మిలినియం హల్ లో నేడు (28 తేదీన గురువారం) మధ్యాహ్నం 3.00 గంటలకు అంతడుపుల నాగరాజు బృందం కళాకారులచే ప్రజా ప్రభుత్వం పిలిచింది సాంస్కృతి కకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా డిసెంబర్ 2వ తేదీ నజయ జయహే ప్రజాపాలన పేరుతో అలేఖ్య కళాబృందాలచే కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# ఓరుగల్లులో ఊపందుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం

మొదటిపేజీ తరువాయి

ఇప్పటి వరకు ఉన్న వెంచర్లలో గజానికి రూ.5వేల వరకు ధర పెంచేయడం గమనార్హం. కాజీపేట, వరంగల్, హన్మకొండ పట్టణాల నుంచి 20 కిలోమీటర్ల పరిధిలో రియల్ భూం కొనసాగుతోంది. భూముల ధరలకు భవిష్యత్‌లో మంచి డిమాండ్ ఏర్పడే అవకాశాలు మెండుగా ఉండడంతో కొనుగోలుదారులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఈనెల మధ్యస్తం నుంచి వరంగల్ పట్టణాభివృద్ధికి సంబంధించిన కీలక ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో రియల్ వ్యాపారం పుంజుకుంటోంది. సరిగ్గా నెలక్రితం వరకు కూడా స్థిరాస్తి వ్యాపారం తీరుపై వ్యాపారులు పెదవి విరిచారు. ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని, దీంతో వ్యాపారం సాగడం లేదన్న అభిప్రాయం రియల్ వర్గాల్లో వ్యక్తమైంది. దీనికి తోడు ఎందుకనో గతేడాది రిజిస్ట్రేషన్ల సంఖ్య.. ఆదాయంతో ఈ సంవత్సరం జరిగిన రిజిస్ట్రేషన్లు, ఆదాయంతో పోల్చినప్పుడు దాదాపు 15 శాతం తక్కువగా నమోదు కావడం గమనార్హం. అయితే కేంద్ర ప్రభుత్వం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ప్రకటించడం ఆ తర్వాత.. రైల్వే డివిజన్ కేంద్రంగా అనౌన్స్ చేయడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వం మామునూరు ఎయిర్ పోర్ట్ పునః ప్రారంభం, ఔటర్ రింగ్ రోడ్డు భూ సేకరణకు నిధుల కేటాయింపు, ఇన్నర్ రింగ్ రోడ్డుకు నిర్మాణానికి, అండర్ డ్రైనేజీ వ్యవస్థకు నిధుల మంజూరు, మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం తెలపడం, గ్రీన్‌ఫీల్డ్ హైవేల నిర్మాణం శరవేగంగా జరుగుతుండటం, పలు రోడ్లకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరీలు ఇవ్వడం వంటి పరిణామాలు రియల్ వ్యాపారానికి దోహదం చేస్తాయన్న అభిప్రాయం రియల్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

### రియల్ సీన్ చేంజ్...!

ప్రభుత్వ అభివృద్ధి చర్యలతో రియల్ వ్యాపారానికి సానుకూలత ఏర్పడింది. హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై మాత్రమే ఇప్పటి వరకు చెప్పుకోదగిన స్థాయిలో ఉన్న రియల్ వ్యాపారం.. ఇప్పుడు ఔటర్ రింగ్ రోడ్డు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో భూం పెరగడం గమనార్హం. కాజీపేట, వరంగల్, హన్మకొండ పట్టణాల నుంచి 20కిలోమీటర్ల వరకు రియల్ భూం కొనసాగుతుండటం విశేషం. ఇక ఇప్పటికే గ్రేటర్ వరంగల్ కార్పోరేషన్ పరిధిలో వెలిసిన వెంచర్లలో, కుడా గజం మీద ఏకంగా రూ.2 నుంచి 5 వేల వరకు ధరలు పెంచేయడం గమనార్హం. సిటీకి దగ్గరలోని భూములకు సమీప భవిష్యత్‌లోనే బాగా డిమాండ్ ఉంటుందని భావిస్తున్న కొనుగోలు దారులు సైతం ఆసక్తి చూపుతున్నారంటూ రియల్ వర్గాలు పేర్కొంటుండటం గమనార్హం.

### వరంగల్‌పై రియల్టర్ల చూపు..!

రాష్ట్ర రెండో రాజధాని స్థాయిలో వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో పాటు తదనుగుణంగా చర్యలు తీసుకుంటుండటంతో ఆంధ్రప్రదేశ్ రియల్టర్లు, హైదరాబాద్‌లోని దిగ్గజ రియల్ వ్యాపార సంస్థలు కూడా వరంగల్‌లో వెంచర్లను నెలకొల్పేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ డెవలప్‌మెంట్‌కు స్కోప్ ఉన్న ప్రాంతాలపై ఆరా తీస్తూ బిజినెస్ ప్లాన్ చేస్తున్నట్లుగా వ్యాపార వర్గాల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### ఇన్నాళ్లు వేరు.. ఇక వేరు..

వరంగల్‌లో రియల్ వ్యాపారం అనేది ఇన్నాళ్లు వేరు.. ఇప్పుడు వేరనే చెప్పాలి. వరంగల్‌ను రాష్ట్రానికి రెండో రాజధానిగా ప్రభుత్వం చెప్పడంతో పాటు నిధులు కూడా మంజూరు చేసింది. వరంగల్ చుట్టూ డెవలప్‌మెంట్ ఎవల్యూషన్ జరగడానికి ఇది దోహదం చేయనుంది. వరంగల్ రింగ్ రోడ్డు, ఎయిర్ పోర్టు, కాజీపేట జంక్షనకు రైల్వే డివిజన్ హోదా, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, నగరానికి అవతల గ్రీన్‌ఫీల్డ్ హైవేల నిర్మాణం జరుగుతుండటం, ట్రైసిటీస్‌ను కలుపుతూ కొన్ని ప్రధాన రహదారులు కూడా వస్తుండటం వంటివి శుభ పరిణామం. వరంగల్ అనేది ఖచ్చితంగా ఫ్యూచర్ సిటీగా చెప్పవచ్చు. ఓ స్థాయి వరకే ప్రభుత్వాల ప్రోత్సాహం నగరాలకు అవసరం అవుతుంది.. ఆ తర్వాత డెవలప్‌మెంట్ అనేది నగరాలు సంపాదించుకుంటాయి. ఆ కోవలో వరంగల్‌కు బాటలు పడుతున్నాయని పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అంటున్నారు.

## నేడు వరంగల్ I డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

నవంబర్ 27, ప్రభాతవార్త బాలసముద్రం :



టి.జి.ఎస్. ఆర్.టి.సి వరంగల్1 డిపో లో ప్రయాణికుల సౌకర్యార్థం నేడు 28.11.2024 గురువారము రోజున డయల్ యువర్ డి.ఎం కార్య క్రమము నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ శ్రీ వంగల మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. 28.11.2024 న గురువారము ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు 9959226047 ఫోన్ నంబరుకు సంప్రదించాలని కోరారు. ముఖ్యంగా హైదరాబాద్, నిజమాబాద్, సిద్ధిపేట, పాలకుర్తి, తరిగొప్పుల రూట్లలో ప్రయాణించే ప్రయాణికులు ఈ కార్యక్రమము లో పాల్గొని తమ సలహాలు, సూచనలు తెలియజేయవలసిందిగా డిపో మేనేజర్ కోరారు .

ఇట్టి రూట్లలో ఏమైనా సమస్యలు ఉంటె రేపు 28.11.2024 ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు నేరుగా 9959226047 ఫోనులో సంప్రదించాలని కోరారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ



శాయంపేట నవంబర్ 27, ప్రభాతవార్త:
మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కోగిల తిరుపతి తల్లి ఎల్లమ్మ మంగళవారం సాయంత్రం మరణించినారు.

విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి మృతురాలి భౌతికకాయానికి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్ ,కరన్ బాబు ,గాదె రాజేందర్, నందం, క్రిష్ణయ్య,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ డిపో ఆర్టీసీ కార్మికులకు వనభోజనాలు

**ఏర్పాటుచేసిన హనుమకొండ డిపో మేనేజర్ ధరమ్ సింగ్**

**ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

నవంబర్ 27 ప్రభాతవార్త బాలసముద్రం :
బుధవారం పవిత్ర "కార్తీక మాసం 2024" సందర్భంగా టి జి ఎస్ ఆర్ టి సి వరంగల్ రీజియన్ లోని హనుమకొండ డిపో లోపనిచేస్తున్న ఉద్యోగులందరికీ మరియు వారి జీవిత భాగస్వాములకు "వనభోజనాలు" హనుమకొండ డిపో మేనేజర్ శ్రీ ధరమ్ సింగ్ ఏర్పాటు చేశారు. గత మూడు సంవత్సరాలుగా ఉద్యోగులు చేస్తున్న కృషికి గుర్తింపుగా, టి జి ఎస్ ఆర్ టి సి వి సి ఎం డి శ్రీ జు.సజ్జనార్ గారి ఆదేశానుసారం కార్తీక మాసం 2024 వనభోజనాలు హనుమకొండ డిపోలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు కూడా నిర్వహించడం జరిగింది. డిపోలో అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో డిపో సిబ్బంది మధ్య ఐక్యతను పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ శ్రీ బి ధరంసింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన వరంగల్ రీజినల్ మేనేజర్ శ్రీ డి. విజయభాను మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రతినిత్యం కష్టపడే కార్మికులకు కొంత ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తాయని వి సి ఎం డి వి సజ్జనార్ మంచి ఆలోచనతో వారి స్ఫూర్తితో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రీజినల్ మేనేజర్ డి విజయభాను అన్నారు. అలాగే కార్మికులు ఆర్టీసీని మరింత అభివృద్ధి పథంలో తీసుకుపోవడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భాను కిరణ్ , ఈ ఈ భాస్కర్, వరంగల్ 1 డిపో మేనేజర్ శ్రీ వంగల మోహన్ రావు, పర్సనల్ ఆఫీసర్ వరంగల్ శ్రీమతి పి అర్పిత, ఎకౌంట్స్ ఆఫీసర్ వరంగల్ శ్రీ ఎల్ రవీందర్ గార్లు మరియు ఎం ఎఫ్ శ్రీ చంద్రశేఖర్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీమతి నాజియా బేగం, డిపో సిబ్బంది పాల్గొన్నారు.





# ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలి





గంగారం నవంబర్27ప్రభాతవ్తా:
ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వైద్యం అందించాలి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు శుద్ధి చేసిన ధాన్యం కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం గంగారం మండలం కోమట్ల గూడెం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగాకుండా కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు శుద్ధి చేసిన ధాన్యం మ్యాచ్చర్ వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. అక్కడ పనిచేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ లతో ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం, రైతుల వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. కొనుగోలు విషయంలో ఎలాంటి అవకతవకులు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మేర తేమ, తాలు,చెత్త లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకురావాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక ద్రుష్టి సారించాలన్నారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకొని మద్దతు ధర పొందాలని కోరారు. ధాన్యం కొనుగోలు పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. అనంతరం గంగారం మండల ఆశ్రమ పాటశాల, కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయాలను తనిఖీ చేసి భోధనా తరగాతులను, డైనింగ్ హాలును, కిచెన్ షెడ్, టాయిలెట్ లను పరిశీలించి చుట్టూ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. విద్యార్థుల యొక్క నైపుణ్యతను అడిగి తెలుసుకున్నారు. గంగారం పి.హెచ్.సి ని తనిఖీ చేసి ఆసుపత్రికి వచ్చే పేషెంట్ లకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకొని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని డాక్టర్ లకు, సిబ్బందికి ఆదేశించారు ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎంపిడిఓ మండల అధికారులు పాల్గొన్నారు

## ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేని కలిసిన ఎమ్మెల్యే

*నర్సంపేట, నవంబర్ 27, ప్రభాతవార్త*



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేని కలిశారు. బుధవారం న్యూడిల్లీలోని 10 రాజాజీ మార్గం నందు గల ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే స్వగృహంలో కలిసి పలు విషయాలపై ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చర్చించారు.

## పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతిని విజయవంతం చేయాలి

*దుగ్గొండి, నవంబర్ 27, ప్రభాతవార్త*



పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతిని విజయవంతం చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిళి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో బుధవారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డా.బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 1న ప్రతి గ్రామంలో, మండల కేంద్రాల్లో, జిల్లా కేంద్రాల్లో అమరవీరుల స్థూపాల వద్ద పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించాలన్నారు. ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె రమేష్, దుగ్గొండి మండల అధ్యక్షులు ముత్యాల స్వామి, మండల నాయకులు తుమ్మలపల్లి మహేందర్, రాములు, గొర్రె శ్రీను, నార సుధాకర్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్వేశాలకు పాల్పడితే చర్యలు తప్పవు

*నెక్కొండ, నవంబర్ 27, ప్రభాతవార్త*



సోషల్ మీడియా వేదికగా ఎవరైనా విద్వేశాలకు గురి చేసే సందేశాలను పంపి వ్యక్తుల మనోభావాలను దెబ్బతీస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్ట్రాగ్రామ్, సోషల్‌మీడియాలలో మత విద్వేషాలకు సంబంధించినవి గాని, వ్యక్తిగత ప్రతిష్టకు సంబంధించినవిగాని, రెండు మతాల మధ్య విద్వేషాలు పుట్టించే మెసేజ్లు కానీ, గ్రామాల్లో గ్రూపుల మధ్య తగాదాలు రేపే విధంగా మేసేజ్లు పెట్టిన గాని కొత్త చట్టాల ప్రకారం వారిపైన కఠినమైన చర్యలు తీసుకోబడుతాయని అదేవిధంగా అలాంటి మెసేజ్లను ఫార్వర్డ్ చేసిన గాని గ్రూప్ అడ్మిన్‌పైన, ఫార్వర్డ్ చేసిన వ్యక్తులపైన కేసులు నమోదు చేయబ డుతాయని కాబట్టి గ్రూప్ అడ్మిన్ అలాంటి విషయాలు గ్రూపులలో మెసేజ్లుపెడితే వెంటనే వాటిని తొలగించి గ్రూపులో నుంచి పెట్టిన వ్యక్తిని రిమూవ్ చేసే విధంగా గ్రూప్ అడ్మిన్ యొక్క బాధ్యత ఉండాలని వారు తెలిపారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలపై కరువైన పర్యవేక్షణ

*కురవి,నవంబర్27,ప్రభాతవార్త:*



కురవి మండలంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలపై పర్యవేక్షణ కరువైందని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోతు కిషన్‌నాయక్ విమర్శించారు. బుధవారం దేవానాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్‌పాయిజన్‌తో అవస్థకు గురై కొన్ని రోజులుగా నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్ధిని మృతిచెందినట్లు వైద్యులు ప్రకటించారన్నారు. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాకిటి గిరిజన ఆశ్రమ పాఠశాలలో అక్టోబర్ 29న సుమారు 60మంది విద్యార్ధినిలు అవస్థకు గురైయ్యారన్నారు. శైలజ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవానాయక్, మున్నినాయక్, వెంకన్న, రాజా, స్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు విత్తనాలు విత్తే ముందు మంచి విత్తనాలను ఎంపిక చేసుకోవాలి

*దుగ్గొండి, నవంబర్ 27, ప్రభాతవార్త*



రైతులు విత్తనాలు విత్తే ముందు విత్తన శుద్ధి చేసి విత్తితే మేలైన పంటలు వస్తాయని జెబిఆర్ మహబూబాబాద్ సైంటిస్టు నాగరాజు అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో బుధవారం మిరప, పసుపు తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ మిరపలో వచ్చే కుచ్చు తెగుళ్ల, వేరుకుల్లు, కొమ్మకుల్లు వ్యాప్తి చేసే వాటికి నివారణ చర్యలు సూచించడం జరిగిందన్నారు. రైతులు వేప నూన వాడకం గురించి వివరించారు. పసుపులో వచ్చే దుంప కుల్లు నివారణ చర్యలు సూచించడం జరిగిందన్నారు. మిరపలో తెగుళ్ల గురించి శాస్త్రవేత్త మాట్లాడుతూ ఎండుతెగుళ్ల నివారణకు వందకిలోల పశువుల ఎరువుకి రెండు కిలోల ట్రైకోడర్మ, రెండు కిలోల సోడోమోనస్ కలుపుకొని కాపర్ యాక్సిక్లోరైడ్, మూడు గ్రాముల లీటర్ నీటిని కలిపి ఏరు వ్యవస్థ తడిచేలా పిచికారి చేసుకోవాలని సూచించారు. రసంపీల్చు పురుగు గూర్చి నివారణకు ఎకరాకు 20.40 అట్టలు, పసుపు అట్టలు అమర్చుకోవాలని తెలిపారు. పిస్టోనిల్ వంద గ్రాముల ఇమిడాక్లోఫీడ్ 140 గ్రాములు ఒకసారి పిచికారి చేసుకోవాలన్నారు. చలికాలంలో నల్లతామర పురుగు వస్తుందని దీని కోసం మిరప పొలం చుట్టు నాలుగు 4.5 వరుసలు ఉన్న పంటను కంచెలాగా వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారిని అల్లకొండ జ్యోతి, ఏఈవో విజయ్, రైతులు లచ్చిరెడ్డి, శ్రీనివాస్, కుమారస్వామి, శ్రీరామోజు ప్రభాకర్, శ్యాంసుందర్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యలను పట్టించుకోని డిడి

### -ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌నాయక్

*మహబూబాబాద్,నవంబర్27,ప్రభాతవార్త:*



జిల్లాలో గిరిజనుల సమస్యలను డిడి పట్టించుకోవడం లేదని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌నాయక్ ఆరోపించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యపట్లగాని, ఉపాధ్యాయుల సమస్యల పట్లగాని, ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ విషయం, వార్డెన్ల విషయం, విద్యార్థి, విద్యార్థిని విషయాల్లో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా వచ్చినటువంటి లోన్ల పర్యవేక్షణలో విద్యార్థుల స్కాలర్‌షిప్ విషయంలో గిరిజన శాఖ పూర్తిగా విఫలమైందన్నారు. ఫారెస్ట్ ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాపాస్ బుక్కుల విషయంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఉద్యోగులపై చర్యలు తీసుకోకపోవడం వెనుక మతలాబు ఎంటని ప్రశ్నించారు. జిల్లాలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై డిడిని విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హతిరాంనాయక్, రిషినాయక్, సోమ్లనాయక్, మంగ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుపల్లి వద్ద వ్యక్తి హత్య..!

*మహాదేవపూర్, నవంబర్ 27, ప్రభాతవార్త ..*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం చంద్రుపల్లి వద్ద మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం కొమ్మెరకు చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తి హార్వెస్టర్ నడిపిస్తుండగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు దాడి చేసినట్టు సమాచారం. ఆ దాడిలో శ్రీకాంత్ అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.. .కాగా ఇందుకు సంబందించిన పూర్తి వివరాలు తెలియరాలేదు.

## వ్యక్తిపై కేసు నమోదు

*మరిపెడ,నవంబర్27,ప్రభాతవార్త:*

మండలంలోని స్టేజితండా శివారు కుడియాతండాకు చెందిన మహిళ పట్ల అదే తండాకు చెందిన జాటోతు అశోక్ తండ్రి వాల్య అసభ్యకరంగా ప్రవర్తించడంతో సదరు మహిళ పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి అతన్ని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించినట్లు మరిపెడ ఎస్సై సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.

## శీతల గిడ్డంగుల జాడేది

*చిన్నగూడూరు,నవంబర్27,ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటను నిల్వ చేయడానికి, వ్యవసాయ ఉత్పత్తులు, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్ల కోసం గిడ్డంగుల సంస్థను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదన చేపట్టింది. గత ప్రభుత్వం ప్రతి మండలంలో గిడ్డంగులు నిర్మించడానికి అనుమతిలో భాగంగా చిన్నగూడూరు మండలానికి కూడా గిడ్డంగులు నిర్మించడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఆ క్రమంలో చిన్నగూడూరు మండలంలోని రైతులు తాము పండించిన పంటలను నిల్వ చేసుకోవడానికి గిడ్డంగులు నిర్మిస్తున్నారని ఆనందంలో మునిగారు. గిడ్డంగులు నిర్మించడానికి మార్కెటింగ్ శాఖ ద్వారా స్థల సేకరణ చేపట్టారు.

**స్థల సేకరణ విషయంలో సందిగ్ధం :** నూతన మండలం చిన్నగూడూరుకు వ్యవసాయ గిడ్డంగుల సంస్థ కేటాయించిన గిడ్డంగులు నిర్మించడానికి ప్రభుత్వ భూమి కోసం స్థల సేకరణ విషయంలో సర్వే చేయగా కొంతమంది మండలకేంద్రంలో నిర్మించాలని ఆసమయంలో ధర్నా కూడా నిర్వహించారు. కాని ప్రభుత్వ అధికారులు గిడ్డంగుల ప్రభుత్వ పెద్దల ఒత్తిడి వల్ల గిడ్డంగులు నిర్మించడానికి మండలకేంద్రంలో సరైన స్థలం లేదనే సాకుతో మధ్యలోనే వదిలేశారు. ఇప్పటికైనా స్థానిక ఎంఎల్ఏ చొరవ తీసుకొని మండలకేంద్రంలో గిడ్డంగుల నిర్మాణానికి తొడ్పడాలని చిన్నగూడూరు మండల ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి ప్రభుత్వరంగ సంస్థలు వస్తే మండలం అభివృద్ధి పథంలో నడుస్తుందని గిడ్డంగుల నిర్మాణాల విషయంలో అడుగు ముందుకు పడకపోవడంతో ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

**తహశీల్దారు మహబూబ్‌అలీ వివరణ :**శీతల గిడ్డంగుల గురించి తహశీల్దారును వివరణ కోరగా గిడ్డంగులు నిర్మించడానికి సరైన స్థలం లభించకపోవడంతో మధ్యలోనే ఆపివేశారని తెలిపారు.

## ప్రజల ఆకాంక్షలు నెరవేర్చితేనే ప్రభుత్వాలకు మనుగడ

### -ఓయూ సోషల్‌సైన్స్ మాజీ డీన్

### రిటైర్డు ప్రొ.కె.శ్రీనివాసులు

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 27 ప్రభాతవార్త :*

ప్రజల ఆకాంక్షలు నెరవేర్చితేనే ప్రభుత్వాలకు మనుగడ ఉంటుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అమలు చేసినప్పుడే సంక్షేమ అభివృద్ధి సాధ్యమని తద్వారా మాత్రమే దేశంలో, రాష్ట్రంలో సుస్థిర పాలననెలకొంటుందని ఓయూ సోషల్ సైనస్స మాజీ డీన్ రిటైర్డు ప్రొ.కె.శ్రీనివాసులు తెలిపారు. బుధవారం కేయూ సెనెట్‌హాల్‌లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలు, వాగ్దానాలు రాజకీయ పనితీరు, అనే అంశంపై జాతీయ సదస్సు రాజనీతి శాస్త్ర విభాగదిపతి డా.సంకినేని వెంకటయ్య అధనయక్షతన జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొ.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ అణగారిన ప్రజలను జీవితాంతం ఆర్థికంగా, ఆత్మగౌరవంతో జీవించేలా చేసేవే నిజమైన సంక్షేమ పథకాలు అని, కులం, మతం ఓట్లు సీట్లు రాజకీయ అధికార ప్రయోజనాలే ధ్యేయంగా ప్రభుత్వాలు పథకాలుతెస్తే పాలకులే సమాజాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టినట్టవుతుందన్నారు. కార్యక్రమంలో రిటైర్డు ప్రనొ.అడప సత్నఆరాయణ, డా.ఎ.హరిప్రనసాద్, ప్రొ.టి.మనోహర్, ప్రొ.ఆర్.మల్లికార్జునరెడ్డి, ప్రొ.వి.రామచందం మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు ప్యానల్స్ స్పీకర్లకు మధ్య ప్రశ్నలతో కూడిన సమాధాన చర్చ కొనసాగింది. కార్యక్రమంలో డా.గడ్డం కృష్ణయ్య, డా.వి.సత్యనారాయణ, డా.వి.నాగరాజు, డా.లలితకుమారి,డా.విజయ్, డా.లక్ష్మీనారాయణ, డా.సంజీవ్, విద్యార్థులు పాల్గొన్నారు.



# బోనస్ పడ్తుండటంతో రైతుల్లో ఆనందం చూస్తున్నాం

**ఆడిటర్ అనంద్‌బాబు**

తొర్రూరు,నవంబర్ 27, ప్రభాతవార్త

ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రంల్లో మద్దతు ధరతోపాటు వెంటవెంటనే రూ.5వందలు బోన్ పడ్తుండటంతో రైతుల కండ్లలో అనందం చూస్తున్నామని వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహణ ఆడిటర్ అనంద్ బాబు అన్నారు.బుధవారం మండలంలోని తొర్రూరు సొసైటీ పరిధిలోని గుర్తురు వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు చేసిన దాన్యం భస్తాలు,మిల్లులకు తరలించిన



భస్తాలు,కొనుగోలు కేంద్రంలో రైతులకు అందుతున్న వసతులను,రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా పలువురు రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఉండటంతో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,రైతు మన్మోహన్ రెడ్డితో మాట్లాడుతుండగా కొనుగోలు కేంద్రాల వద్ద నిర్వహాణ బాగుందని,ప్రభుత్వం రైతులకు హామీ ఇచ్చిన మేరకు సన్నాలకు మద్దతు ధర 2320తోపాటు బోనస్ కింటాకు రూ.5వందలు మొత్తం కలిపి రూ.28వందల చొప్పుల మా ఖాతాల్లో పడ్డాయని ఆయనతోపాటు పలువురు రైతులు తెలుపూ ప్రభుత్వ కొనుగోలు,చెల్లింపులపై ఆనందంగా ఉన్నట్లు తెలిపారని తెలిపారు.

## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

తొర్రూరు,నవంబర్ 27,ప్రభాతవార్త



ఉపాధా ్యయుల సమస్యలను పరిష్కరించాలని,పెండింగ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్టియూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద్ గౌడ్ అన్నారు.బుధవారం తొర్రూరు పట్టణంలోని స్థానిక హైస్కూల్లో ఎస్టియు జిల్లా అధ్యక్షుడు కొరివి సుధాకరా చారి అధ్యక్షతన నిర్వహించిన ఎస్టియు జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయుల మెడికల్ రియంబర్స్మెంట్,విధానాని ్ల మార్చి ఆన్‌లైన్‌లో ఇవ్వాలని కోరారు.పెండింగ్‌లో ఉన్న అన్ని బకాయిలను వెంటనే విడుదల చేసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఎస్‌జిటి,స్కూల్ అసిస్టెంట్ల మధ్య వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలని కోరారు.కర్మకాండము చేసిన ఉద్యోగికి 15 రోజుల వేతనాలతో కూడిన సెలవులు ఇవ్వాలన్నారు.కేజీవీబీ,ఎస్ఎస్ఏలో పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి మినిమం టైం స్కేలు ఇవ్వాలన్నారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరంలో ఎస్‌టియు అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు.ఎమ్మెల్సీ అభ్యర్థిగా జాక్టో పక్షాన బలపరిచామని కావున ఆయన గెలుపుకు కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఎస్టియు జిల్లా అధ్యక్షులు కొరివి సుధాకరా చారి,ప్రధాన కార్యదర్శి జి.యాకూబ్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు గుంటుక యాకయ్య, ఉపాధ్యాక్షుడు చంద్రప్రకాష్, డి.చంద్రమౌళి,జి.శ్రీనివాస్,సిహెచ్ రమేష్,హరికృష్ణ చారి,ప్రభాకర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ ఎంపి నిధులతో సిసిరొడ్డు పనులు

ఇనుగుర్తి, నవంబర్ 27, ప్రభాతవార్త

రాజ్యసభ ఎంపి వద్దిరాజు రవిచంద్ర స్వంత నిధులతో ఇనుగుర్తి అన్నారం వెళ్ళుదారిలో రూ.10లక్షలతో చేపడుతున్న సిసిరొడ్డు పనులు ఎంపి రవిచంద్ర సహోదరులు వద్దిరాజు దేవేందర్ సిసిరొడ్డు పనులను పిఆర్ డిఈ రాంబాబుతో కలిసి ప్రారంభించారు.గ్రామానికి ముఖ్యమైన సిసిరోడ్డు పనులను చేపడుతుండటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న,ఏఈ మానస రెడ్డి,మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి,బిఆర్ఎస్ గ్రామపార్టీ అద్యక్షులు బేతుమల్ల చంద్రయ్య,ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, ఉమ్మగాని మల్లయ్య,సీనియర్ నాయకులు సత్తూరు యాదగిరి,గుగులోతు బొజ్యా,కొట్టం రాంచరణ్ గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రైతును రాజు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

తొర్రూరు,నవంబర్ 27,ప్రభాతవార్త



రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని మడిపల్లి గ్రామంలో పిఎసిఎస్,ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామసహాయం కిషోర్ రెడ్డిలతో కలిసి తిరుపతిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం అమ్మి ప్రభుత్వ మద్ధతు ధరను పొందాలని తెలిపారు.రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని,తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం రూ.500 రూపాయల బోనస్ ఇస్తుందని తెలిపారు.రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వెన్నెం సోమిరెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, వెంటాచారి, సంధ్యారాణి,కా ంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి,తూనం శ్రావణ్ కుమార్,నరసింహారెడ్డి,నలుగురి రామలింగం, వెంకట్‌రెడ్డి, సాగర్ ఏపిఎం సంజీవరావు,ఏఈఓ ఆమని,సొసైటీ డైరెక్టర్ పాపిరెడ్డి,ఎఫ్ఈసి చైర్ పర్సన్ లక్ష్మి,ఐకెపి సీఈవో విక్రమ్,సిసి వెంకటయ్య,ఆడిటర్ ఆనంద్‌బాబు,వెలుగు సంతోష్,సెంటర్ ఇంచార్జ్‌లు అనిల్,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నర్సింహులపేట,నవంబర్ 27, ప్రభాతవార్త

వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహశీల్దార్ చప్పడి నాగరాజు,మండల ప్రత్యేక అధికారి ప్రేమ్‌కుమార్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధికోహించాలన్నారు.ప్రతిరోజు మెను ప్రకారం భోజనం అందిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ...ఏమైన ఇబ్బందులు తెలత్తితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ఎచ్ఎం,ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## లైసెన్సు డీలర్ వద్దమాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి

నెల్లికుదురు (దంతాలపల్లి),నవంబర్ 28, ప్రభాతవార్త



రైతులు విత్తన లైసెన్సు డీలర్ వద్దమాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని స్దానిక ఎంఏఓ వాహిణి రైతులకు సూచించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రైతులు యాసంగికి సంసిద్దులౌతున్నందున నఖిలీ విత్తనాలతో మోసపోకుండా లైసెన్సు ఉన్న విత్తన డీలర్ల వద్దనే కొనుగోలు చేసుకోవడంతోపాటు సంబంధిత షాపుల నుండి విక్రయ రశీదులు తప్పనిసరిగ్గా తీసుకోవాలని సూచించారు.రైతులకు విత్తనాల్లో తేడా వచ్చినట్లైయితే సమాచారం ఇవ్వాలన్నారు. ఏఈఓలు దీక్షిత్,శిరిష తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల కుర్మలను విస్మరిస్తున్న ప్రభుత్వం

ఇనుగుర్తి,నవంబర్ 27, ప్రభాతవార్త



గొల్ల,కుర్మలను కాంగ్రేస్ ప్రభుత్వం విస్మరిస్తుందని,ఎన్నికల ముందు కాంగ్రేస్ ఇచ్చిన హామీల అమలులో కాంగ్రేస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని గొర్రెల,మేఖల పెంపకం దారుల సంఘం మండల అద్యక్షులు చిన్నాల కట్టమల్లు అన్నారు.బుధవారం మండల కుమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో డిటి ఆకుల రాజుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు చిన్నాల కట్టయ్య,మండల నాయకులు బొబ్బల ముత్తయ్య,చిరబోయిన సతీష్,నర్రా ఉమేష్,నర్రా సుధాకర్,వర్దోలు అశోక్,కట్ల అనీల్,నామాల మహేష్,నర్ర రాజు,చిన్నాల పరుశరాములు, నాయిని శ్రీను,వెలుగలబోయిన కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మించాలి

నర్సింహులపేట, నవంబర్ 27, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం మండలానికి మంజూరి కాగ,వివిధ కారణాలతో వేరే మండలానికి తరలిస్తున్నారని,మండల కేంద్రంలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టాలని బిఆర్ఎస్ మాజీ మండల యూత్ అద్యక్షులు బండి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం రెండవ దశాలో రాష్ట్రవ్యాప్తంగా 26 మంజూరికాగ,అందులో ఒక్కటి డొర్నకల్ నియోజకవర్గానికి మంజూరి కావడం హర్షనీయం అన్నారు.నియోజకవర్గంలో గిరిజన,బడుగు,బలహీన వర్గాల ప్రజలు ఎక్కువగా ఉన్నందున మండల కేంద్రంలో నిర్మాణం చేపట్టాలని కోరారు.

## కేయూ ఇంటర్ యూనివర్శిటీ జూడో పురుషుల జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 27 ప్రభాతవార్త :



కేయూ సౌత్ వెస్ట్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ జూడో జట్టును ఎంపిక చేసినట్లు కేయూ క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య తెలిపారు. భూపాల్‌లోని ఎల్ఎన్‌సీటీ యూనివర్శిటీలో జరిగే పోటీలలో ఈజట్టు పాల్గొంటుందని ఆచార్య వై.వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారులకు కేయూ ఉపకులపతి ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అభినందనలు తెలిపారు.

# వరంగల్ 1డిపోలో 75వ రాజ్యాంగ అవతరణ దినోత్సవ వేడుకలు

*నవంబర్ 27, ప్రభాతవార్త బాలసముద్రం*

:ఆర్టీసీ వరంగల్ 1 డిపోలో 75వ రాజ్యాంగ అవతరణ దినోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వరంగల్ 1 డిపో మేనేజర్ వంగల మోహన్ రావు మాట్లాడుతూ భారతదేశంలోని సర్వ మతాలు సర్వ కులాలకు సమాన హక్కులు కల్పిస్తూ రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశంలో జన్మించడం మన అదృష్టమని అటువంటి మహా నాయకులు చూపిన బాటలో మనందరం నడవాలని, ఆయన రచించిన రాజ్యాంగాన్ని, ఆయన సూచించిన మంచి మార్గాన్ని అందరూ ఆదర్శంగా తీసుకొని నడవాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశనికే కాకుండా ప్రపంచ దేశాలు కూడా ఆయన మార్గాడి కొనియాడి ఆదర్శవంతంగా నిలిచారని, అటువంటి మహనీయుడి బాటలో మనమందరం నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ వంగాల మోహన్ రావు గారు మెకానికల్ ఫోర్ మెన్ శ్రీనివాసులు , ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర, జోనల్, రీజినల్ కమిటీ



సభ్యులు బట్టు స్వామి, తోట శ్రీనివాస్, ఆకారపు మురళి , మూడు రమేష్ , కరీంనగర్ జోనల్ కన్వీనర్ గడ్డం తిరుపతి , వరంగల్ రీజినల్ ప్రెసిడెంట్ గుడెల్లి దేవేందర్ , రాజారపు మొగిలి , దీ శ్రీనివాస్ , బి రవి , కార్గో రామయ్య , ఎల్ జి ఎస్ కుమార్ , చక్రి , సీతారాం నాయక్ , ప్రభాకర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# బియ్యం,సరుకుల నాణ్యతను ఖచ్చితంగా పాటించాలి

**తహసిల్దార్ కాల్వల సత్యనారాయణ.**

*శాయంపేట, నవంబర్ 27, ప్రభాతవార్త:*

విద్యార్థులు తినే బియ్యం,సరుకుల నాణ్యతను ఖచ్చితంగా పాటించాలని తహసిల్దార్ కల్వల సత్యనారాయణ అన్నారు. బుధవారం శాయంపేట మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పులే, తెలంగాణ బిసి వెల్ఫేర్ రెసిడెన్సీయల్ (బాలుర) స్కూళ్ల ను తనఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు పెట్టె భోజనం, కూరలు బావుంటున్నాయా అడిగి తెలుసుకున్నారు. బియ్యం, సరకులు స్టోర్ , స్నానాల గదులను పరిశీలించారు.తప్పనిసరి మెనూ పాటించాలని సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం శుభ్రత,



పోషకాహార విలువలు కలిగి ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీలు తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది నాగరాజు పాల్గొన్నారు

## సంగిశెట్టి నర్సయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ హై స్కూల్ గా మార్పు

*రాజాపేట, నవంబర్ 27 ప్రభాతవార్త*



రాజాపేట మండలం రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా మారుస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం సీనియర్ నాయకులు బల్ల యాదేశ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ లు వివరాలు చెప్పారు. ఈ సంవత్సరం లేదా వచ్చే సంవత్సరం నుండి పాఠశాల తరపున ఇచ్చే ప్రతి ధ్రువీకరణ పత్రం తోపాటు తీసి మెమోలు కూడా ఎస్ ఎస్ ఎన్ ఎమ్ జెడ్పిహెచ్ఎస్ రఘునాథపురం పేరుతో విడుదల చేయనున్నట్లు తెలిపారు. గతంలో రఘునాథపురం గ్రామంలో ఎస్ఎస్సి వరకు విద్యా బోధన ఉండాలనే ఉద్దేశంతో సంగిశెట్టి నరసయ్య తనకున్న రెండు ఎకరాలకు పైగా విలువైన స్థలాన్ని ఉన్నత పాఠశాలకు అందజేస్తూ పాఠశాలను కూడా నిర్మించి తన ఔన్నత్యాన్ని, దాతృత్వాన్ని, విద్యపై ఉన్న అమితమైన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పెంటయ్య గౌడ్ బల్లయాదేశ్ లతోపాటు గ్రామ పెద్దలు నాయకులు యువకులు, మహిళలు ప్రజలు మరోసారి సంగిశెట్టి నరసయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## గంధం ఊరేగింపును విజయవంతం చేయాలి

*ఆలేరు, నవంబర్ 27 ప్రభాతవార*

ఈనెల 29న ఆలేరు పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న గంధం ఊరేగింపు ఉత్సవాన్ని విజయ వంతం చేయాలని దర్గా సంర క్షకులు హాజరత్ మదర్ హుస్సేన్ హాలీ బీద ని మధు కుమార్ కోరారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 29న ఆలేరు పట్టణంలోని నాలుగో వార్డ్ కాటమయ్య నగర్ లోని బీద ని మధు కుమార్ ఇంటి దగ్గర నుండి రామసముద్రం బైపాస్ రోడ్డులో గల జిందాషా మదర్ బాబా దర్గా వరకు గంధం ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి, జనగాం ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మాజీ మొదటి చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య వైస్ చైర్మన్ మొరిగాడి

## శాయంపేటలో ఉచిత వైద్య శిబిరం.

*శాయంపేట, నవంబర్ 27, ప్రభాతవార్త:*




శాయంపేటలో బుధవారం అపోలో రిచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల్లోని 300 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సుమన్ రావు, వైద్య సిబ్బంది అజయ్, స్వాతి , సోనా, శ్రీ లక్ష్మీ, కుమార్ , హరికృష్ణ పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయండి

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

ఈ నెల 30వ తేదీ నుంచి 5వ తేదీ వరకు బీజేపీ ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని బీజేపీ నేత దాసరి మల్లేశం అన్నారు. బుధవారం బీజేపీ ఆలేరు అసంబ్లీ విస్తృత స్థాయి సమావేశం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శీను అధ్యక్షతన యాదగిరిగుట్టలో మయూరి గ్రాండ్ లో ఈ సందర్భంగా దాసరి మల్లేశం మాట్లాడుతూ ... కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకిరాకముందుకు 6 గ్యారెంటీలు420 హామీలు ఇచ్చి ఏది అమలు చేయకుండా విజయోత్సవాలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రజలకు తీసుకెళ్లడానికి ఈనెల 30 నుండి నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున బీజేపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూర్ అశోక్ గౌడ్,బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిత్రజనరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జాంగిర్, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, అచ్చయ్య, రచ్చ శ్రీను, చిరిగే శ్రీను, దాచేపల్లి శ్రీను, బొట్టు కృష్ణ, మాధురి, రాజేందర్ రెడ్డి, కర్రె ప్రవీణ్ , గుంటుపల్లి సత్యం, గజరాజు, కాశీనాథ్, పూజారి కుమారస్వామి, తొండ కృష్ణ, చిలుమూల రవీందర్ రెడ్డి, శత్రు నాయక్,నంద గంగేష్,దయ్యాల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

*రాజాపేట, నవంబర్ 27 ప్రభాతవార్త*

రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో మాలల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ బుధవారం చేపట్టారు. డిసెంబర్ 1వ, తేదీన సికింద్రాబాద్ పేరేడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహగర్జన విజయవంతం చేయాలని పంబ కరుణాకర్ కోరారు.




## దీక్ష దివాస్ ను విజయవంతం చేయండి

*హసన్ పర్తి, నవంబర్ 27, ప్రభాతవార్త.*



నవంబర్ 29 దీక్షా దివాసులు విజయవంతం చేయాలని హసన్ పర్తి మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి రజని కుమార్ అన్నారు. 66వ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బండి రజని కుమార్ మాట్లాడుతూ ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని, ఎన్నో ఏళ్లుగా తెలంగాణ ఆకాంక్షల కోసం ఎంతోమంది పోరాడిన కూడా,కెసిఆర్ చేపట్టినటువంటి దీక్షతో తెలంగాణ స్వరాష్ట్రం సాధ్యమైందని అన్నారు.ఆనాటి ఉద్యమ గురుతులను నేటి తరానికి తెలియజేసే విధంగా దీక్షా దివాసులు ఘనంగా నిర్వహించాలని అందులో ప్రతి ఒక్కరు బాగా స్వాములు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లారెడ్డి,బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ చెంచు రవీందర్,సొసైటీ డైరెక్టర్ చుంచు విజేందర్,సీనియర్ నాయకులు సూరం వాసుదేవరెడ్డి,ఇమ్మడి రాజేందర్,నదునూరి నాగరాజు,వేణుగోపాల్,వేల్పుల సాయి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ విద్యార్థికి బ్రాంజ్ మెడల్

*హసన్ పర్తి, నవంబర్ 27, ప్రభాతవార్త.*



తెలంగాణ రాష్ట్ర స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 17 సంవత్సరాల లోపు విద్యార్థిని విద్యార్థులకు హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న జన్ను నిశాంత్ బ్రాంజ్ మెడల్ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి తెలిపాడు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో నిశాంత్ ను ఘనంగా సత్కరించారు. నిశాంత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన దీవించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం వెలుగటి కల్పనా రెడ్డి, ఎలక రాజు సదానందం, గడ్డం వెంకటేశ్వర్లు, గంజి బద్రీ నారాయణరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు ఆర్థిక ఉపశమనం

*వర్ధన్నపేట, నవంబర్ 27, ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ పథకం ద్వారా రైతులకు ఆర్థిక ఉపశమనం లభిస్తోందని వర్ధన్నపేట ఏవో విజయ్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం పలువురు రైతులను కలిసి వారితో మాట్లాడారు. అనంతరం ఓ ప్రకటన విడుదల చేశారు. రైతులకు రుణమాఫీ చేయడం వల్ల మళ్లీ నూతన రుణం పొందగలిగారని, యాసంగి సీజన్ పంటలకు కావలసిన పెట్టుబడి, తినడానికి కావాల్సిన ఖర్చులు, ఎరువులు, ఇతర అవసరాలకు కావాల్సిన డబ్బును సకాలంలో సమకూర్చుకోగలిగామని రైతులు ఏవోతో తెలిపినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి రైతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారని అన్నారు. రుణమాఫీ వల్ల రైతులందరికీ ఉత్సాహం, కొత్త ఉజ్వల భవిష్యత్తుకు మార్గం ఏర్పడిందన్నారు.

# ఈ రోడ్డు పనులు పూర్తయ్యేది ఎప్పుడు?

**అసంపూర్తి రోడ్డు పనులతో ప్రజలఅవస్తలు నిబంధనలు పాటించని కాంట్రాక్టర్**

**దుమ్ము ధూళి చెలరేగడంతో రోగాల బారిన ప్రజలు**

**రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి**

**పిఎసిఎస్ వైస్ చైర్మన్ తండ నగేష్**



**ములుగు, నవంబర్ 27, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో పాలంపేట నుండి లక్ష్మీదేవి పేట అంబేద్కర్ సెంటర్ వరకు మెటల్ వేసి అసంపూర్తిగా వదిలి వేసిన రోడ్డు పనులతో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏడాది క్రితం పాలెంపేట నుండి లక్ష్మీదేవి పేట వరకు రోడ్డు పనులు ప్రారంభించి మెటల్ వేసిన కాంట్రాక్టర్ పనులను అసంపూర్తిగా వదిలివేశారు. గత రెండు నెలల క్రితం లక్ష్మి దేవిపేట గ్రామంలోని ప్రధాన రహదారిలో రోడ్డు పనులు ప్రారంభించి మెటల్ వేసిన కాంట్రాక్టర్ బీటి వేయకుండా పనులను వదిలివేయడంతో వాహనాలు వెళుతుంటే చెలరేగిన దుమ్ము కారణంగా ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాలంపేట నుండి లక్ష్మీదేవి పేట వరకు మెటల్ రోడ్డు వేసిన రోడ్డుపై వెంటనే బీటీ వేసి పనులను పూర్తిచేసే ప్రజలకు సౌకర్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు. 1 ఫోటో (తండ నగేష్) దుమ్ముతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు పిఎసిఎస్ వైస్ చైర్మన్ తండా నగేష్ గ్రామంలో రోడ్డు పనులు ప్రారంభించి అసంపూర్తిగా వదిలివేయడంతో చెలరేగుతున్న దుమ్ము కారణంగా ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పనులు అసంపూర్తిగా వదిలివేయడం కారణంగా వచ్చిపోయే వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఆయకట్టు పొలాలకు వెళ్లే రైతులు రోడ్డు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే కాంట్రాక్టర్ చేత పనులు పూర్తి చేయించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని నగేష్ కోరారు.

## మల్లంపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి స్థల పరిశీలన

*ములుగు, నవంబర్ 27, ప్రభాతవార్త :*



వైద్య ఆరోగ్యశాఖ మరియు కుటుంబ సంక్షేమ సంచాలకులు మరియు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాల్ రావు , రెవెన్యూ ఇన్స్పెక్టర్. విజేందర్ ,గ్రామ కార్యదర్శి. రాజు గార్ల బృందం మల్లంపల్లి గ్రామంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు భూమిని కేటాయించడం కొరకు మల్లంపల్లి గ్రామాన్ని సందర్శించారు. మల్లంపల్లి గ్రామంలో సర్వే నంబర్ 1896 నందు 10 గుంటల భూమిని గుర్తించి పంపించడం జరిగింది. మరియు ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి మూడు కోట్ల అంచనాతో రాష్ట్ర అధికారులకు పంపించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ శ్రవణ్ కుమార్ మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. గోపాలరావు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మల్లంపల్లి కేంద్రాన్ని సందర్శించి, రికార్డులను మందుల నిల్వలను పరిశీలించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కు వచ్చే రోగులను , ఆప్యాయతతో పలకరించి, సేవలందించాలని బి.పి, షుగర్ ,పరీక్షలను చేసి మందుల పంపిణీ చేయాలని, సమయపాలన పాటించాలని సిబ్బందికి తెలిపారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో లక్ష్యాలను 100 సాధించాలని సిబ్బందినీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఎంఎల్ హెచ్ పి, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాస్ పరక్2024 సర్వే ను విజయవంతం చేయాలి

**.జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని**



**ములుగు, నవంబర్ 27, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా డిసెంబర్ 4వ తేదీన నిర్వహించబడుతున్నటువంటి న్యాస్ పరాక్2024 సర్వే నిమిత్తం ములుగు జిల్లాలోని ఎంపిక చేయబడినటువంటి 70 పాఠశాలలకు గాను అబ్జర్వర్లకు ఆదర్శ పాఠశాల బండారుపల్లి యందు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు జి పాణిని గారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్నటు వంటి సర్వే లో భాగంగా ములుగు జిల్లాలో ఎంపిక చేయబడినటు వంటి పాఠశాలల్లో సర్వే ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాలని, శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సర్వేను విజయవంతం చేయాలని అన్నారు. 4వ తేదీ రోజు సమస్త యాజమాన్య పాఠశాలల్లో నిర్వహించబడే సర్వేకు అందరూ ప్రధానోపాధ్యాయులు అబ్జ ర్వర్లకు మరియు ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు సహకరించాలని మరియు సర్వే నిర్వహించబడే రోజు ఉపాధ్యాయులకు సెలవు మంజూరు చేయకుండా విద్యార్థులు 100 హాజరు అయ్యేలా ముందస్తు ఏర్పాట్లు, సూచనలు చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాస్ పరక్2024 జిల్లా కోఆర్డినేటర్ ఇ. సూర్యనారాయణ, సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ కాటం మల్లారెడ్డి, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి అప్పని జయదేవ్, డీఈఓ కార్యాలయ అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ సైకం శ్రీనివాస్ రెడ్డి, రిసోర్స్ పర్సన్లు సోమారెడ్డి, సూర్యనారాయణ, పాఠశాల ప్రిన్సిపల్ దేవకీదేవి మరియు జిల్లాలోని 70 మంది అబ్జర్వర్లు మరియు రిజర్వ్ స్టాప్ హాజరు కావడం జరిగింది.

## సీఎం కప్ పై సమావేశం

**మంగపేట నవంబర్27, ప్రభాతవార్త.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ లో భాగంగా గ్రామ పంచాయతీలు మండల స్థాయిలో వివిధ రకాల గేమ్స్ జరుపుటకు గాను ఈరోజు మధ్యాహ్నం రెండు గంటలకు మండల విద్యా వనరుల కేంద్రం నందు సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధ్యక్షతన మరియు మండల విద్యాధికారి నిర్వహించడ మైనది. సమావేశమునకు మంగపేట మండలం పీడీలు మరియు హెడ్మా స్టర్లు పాల్గొనడం జరిగింది. మంగపేట మండలం లోని గ్రామ పంచాయతీలలో డిసెంబర్7,8 తేదీలలో క్రీడలు నిర్వహించడానికి సమావేశం నందు తెలపడం జరిగింది. పైన తెలిపిన షెడ్యూల్ తేదీలలో జరగబోవు గేమ్స్ పాల్గొనదలచిన క్రీడాకారులు ఆయా స్కూల్స్ నందు మరియు గ్రామపంచాయతీ సెక్రటరీలకు వారి పేర్లు నమోదు చేయించు కోగలరని సమావేశం ద్వార వివరాలను పొద్నే మేనక వివరించారు.



## ఆర్య వైశ్య మహాసభ మంగపేట అధ్యక్షులుగా సిద్దంశెట్టి కనకరావు

*మంగపేట నవంబర్ 27, ప్రభాతవార్త.*





మంగపేట మండల ఆర్య వైశ్య మాహా సభ అధ్యక్షులుగా సిద్ధంశెట్టి కనకారావు, ప్రధాన కార్యదర్శిగా అనంతుల రవి గుప్తా,, కోశాధికారిగా సిరికొండ శ్రీనివాస్ లను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ములుగు జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు కొమురవెల్లి రమేష్. ప్రధాన కార్యదర్శి ఆనంతుల కృష్ణమూర్తి కోశాధికారి పాలడుగుల చంద్రశేఖర్ లకు సన్మానం కార్యక్రమం జరిగింది

# ములుగు వార్త

## అంగరంగ వైభవంగా వరంగల్ ఏసీపీ కుమార్తె వివాహ మహోత్సవం

**హాజరైన పోలీసు ఉన్నతాధికారులు, రాజకీయ ప్రముఖులు**



**వరంగల్/ములుగు నవంబర్ 27 ప్రభాతవార్త :** ములుగు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా మూడేళ్ల విధినిర్వహణలో ఎలాంటి మచ్చలేని అధికారిగా పేరు తెచ్చుకొని ఏసీపీ గా పదోన్నతి పొందిన తీర్థాల సత్యనారాయణ సుజాత దంపతుల కుమార్తె డాక్టర్ కేష్మా స్వరాజ్ వివాహం హనుమకొండ శ్రీ సత్య సాయి కన్వెన్షన్ హాల్లో బుధవారం కన్నుల పండుగ జరిగింది. నిజామాబాద్ కు చెందిన డాక్టర్ జ్ఞానదీప్ తో కేష్మా స్వరాజ్ వివాహం ఖాయం కావడంతో సోమ, మంగళ, బుధవారం రోజుల్లో సత్యనారాయణ ఇంట్లో పెళ్లి సందడి మొదలైంది. ఈ వివాహ వేడుకలు హల్దీ ఫంక్షన్ తో ప్రారంభమైన వివాహ కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. సత్యసాయి కన్వెన్షన్ హాల్లో పోలీసు ఉన్నతాధికారులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు వివిధ పార్టీల రాజకీయ నాయకులు బంధుమిత్రులు సకుటుంబంగా హాజరై నూతన వధూవరులను హృదయపూర్వకంగా ఆశీర్వదించారు.

## డిసెంబర్ 3న గీత కార్మికుల జిల్లా సదస్సు ను విజయవంతం చేయాలి

**గీత కార్మికుల కరపత్రం ఆవిష్కర కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** డిసెంబర్ 3న జరిగే కల్లు గీతకార్మికుల జిల్లా సదస్సును విజయవంతం చేయాలని,పసర రాంపూర్ తాళ్ల మండవలో బుధవారం కల్లుగీత కార్మికులసంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, గీత కార్మికులతో కలిసి కలపత్రం ఆవిష్కరణ చేశారు. పసర రాంపూర్ కల్లుగీత కార్మిక సొసైటీ అధ్యక్షుడు జక్కు రాజుగౌడ్ అధ్యక్షతన ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయగా, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూ, డిసెంబర్ 3న ములుగు జిల్లాలో జరగనున్న కలుగీత కార్మికులసంఘం జిల్లా సదస్సుకు ములుగు జిల్లాలో ఉన్న అన్ని మండలం నుండి, ప్రతి గ్రామ సొసైటీల నుండి గీత కార్మికులు అందరూ వచ్చి కల్లుగీత కార్మికుల సదస్సును విజయవంతం చెయ్యాలని అన్నారు. ములుగు జిల్లాలో ఉన్న గౌడ కులస్తులందరికీ టూ వీలర్ బైకులు ఇవ్వాలని, ఏజెన్సీ పేరుతో రద్దు అయిన సొసైటీలను పునరుద్ధించాలని, ప్రతి ఒక్క గీతా కార్మికునికి సేఫ్టీ మోకులు ఇవ్వాలని, ప్రతి సొసైటీకి 560 జీవో ప్రకారము 5 ఎకరాల భూమి ఇవ్వాలని అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో నీర ప్రాజెక్టు ఏర్పాటు చేసి, గీత కార్మికులకు ఉపాధి కల్పించాలని, చట్ట వ్యతిరేకంగా తాడి చెట్లు నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.వృత్తి పింఛన్ 2000 నుండి 5000 కు పెంచాలని, తాడిచెట్టు పై పడ్డ వారికి పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియా చెల్లించాలని, మద్యం షాపుల్లో 15 శాతం రిజర్వేషన్లు 50 కు పెంచి సొసైటీలకే ప్రాతినిధ్యం ఇవ్వాలని, గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం బెల్ట్ షాపులు నియంత్రణ చేయాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పూజారి నరసయ్య గౌడ్, బుర్ర వేణు గౌడ్,జక్కు బిక్షపతి గౌడ్, జక్కువేణుగౌడ్, పూజ సారంగంగౌడ్, బొమ్మగాని శోభన్ గౌడ్, తదితర కల్లు గీత కార్మికులు పాల్గొన్నారు

# బాల్యవివాహాలు బాలికల అభివృద్ధికి నిరోధకాలు

..బాలికా అభివృద్ధి అధికారి.. (జిసిడిఒ) రమాదేవి.

బాల్య వివాహాలు ఓ సామాజిక దురాచారం..

బాలల పరిరక్షణ అధికారి.. ఎన్ హరికృష్ణ.

**ఏటూరునాగారం రూరల్, నవంబర్ 27 (ప్రభాతవార్త).**మండల కేంద్రం లో జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యం లో బాల్య వివాహ నిరోధానికి దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "బాల్ వివాహ్ ముక్త్ భారత్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పరిరక్షణ అధికారి ఎన్ హరికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బాలికా అభివృద్ధి అధికారి (జిసిడిఒ) రమాదేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, బాల్య వివాహాలు బాలికల అభివృద్ధికి నిరోధకాలు అని అన్నారు. ఒకప్పుడు బాల్య వివాహాలు వివిధ కారణాల జరిగేవని, సమాజం బాగా నాగరికంగా అభివృద్ధి చెందినప్పటికీ నేటికీ బాల్యవివాహాలు జరగడం దురదృష్టకరం అన్నారు. బాలికలు తమ హక్కులపై అవగాహన ఉండాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వారు సమాజానికి గొప్ప పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ములుగు మారుమూల జిల్లా అయినప్పటికీ జిల్లాలో బాల్యవివాహాలు తగ్గించడం లో కృషి చేస్తున్నందుకు జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బందిని అభినందించారు. అనంతరం బాలల పరిరక్షణ అధికారి ఎన్ హరికృష్ణ మాట్లాడుతూ, బాల్య వివాహాల నిర్మూలన కోసం దేశవ్యాప్తంగా "బాల్ వివాహ్ ముక్త్ భారత్" కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఆడపిల్లలు ఎవరికీ తక్కువకాదని, వారు ప్రతీ




సమస్యను ధైర్యం తో పరిష్కరించుకునే నేర్పును ప్రదర్శించాలని అన్నారు. బాల్యవివాహాలు సామాజిక దురాచారం అని దాని నిర్మూలన కొరకు కృషిచేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. అనంతరం బాల్య వివాహ నిషేధ చట్టం 2006 పై అవగాహన కల్పించారు. సోషల్ వర్కర్ (ఎం) సుమన్ మాట్లాడుతూ, అత్యవసర సమయంలో చాలిడ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్లను 1098, 112 లకు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, వారు వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని అన్నారు. చివరగా బాల్య వివాహ నిర్మూలనలో తమ వంతు భాధ్యత వహిస్తామని, ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కేజీబీవీ ఏటూరు నాగారం ప్రత్యేక అధికారి (ఎస్ఒ) అరుణ, డిసిపియు సోషల్ వర్కర్ (ఎం) కె సుమన్, పాఠశాల ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# భూటారం గ్రామాన్ని తరలించుటకు పెసా గ్రామ సభ

..సుమారుగా 95 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఏకగ్రీవ తీర్మానం..

.పెసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్.



**ఏటూరునాగారం రూరల్, నవంబర్ 27(ప్రభాతవార్త ).**మండలంలోని భూటారం గ్రామస్తులు గోదావరి వరదలు వచ్చినప్పుడల్లా ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని గడపాల్సి వస్తుందని మా గ్రామాన్ని తరలించాలని గ్రామ సభ ఏర్పాటు చేసుకొన్నారు. బుధవారం గ్రామ కుల ఆచార సాంప్రదాయ పెద్ద, సోలం చొక్కారావు అధ్యక్షతన జరిగిన ఈ గ్రామ సభలో పెసా కోఆర్డినేటర్ ప్రభాకర్ మాట్లాడుతూ, ఏజెన్సీ లో గ్రామ అభివృద్ధి కొరకు గ్రామ సభలదే అంతిమ నిర్ణయం పెసా చట్టం ద్వారా కల్పించబడిందన్నారు. కుల ఆచార, సంప్రదాయాలకు అనుగుణంగా నిర్ణయాలు చేసుకొని తీర్మానించుకోవాలని చట్టంలో పేర్కొనబడిందన్నారు. గ్రామంలో 260 మంది ఓటర్లు ఉండగా 150 పైగా హాజరై ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. 1986, 2022, 2023 సం " లో గోదావరి వరదలవల్ల ఆర్థికంగా నష్టపోయమన్నారు. తీర్మాణాలు.. తుపాకులగూడెం ఆర్ బి రోడ్డు ప్రక్కన గ్రామం లోని సుమారుగా 95 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. గ్రామం లో వ్యవసాయ రైతులకు " సీఎం గిరివికాస పథకం ద్వారా బోర్లు వేయాలన్నారు. 1986 సం " లో పోడు చేసుకొన్న కుటుంబాలకు గ్రామంలో ఎఫ్ఆర్సి కమిటీని ఏర్పాటు చేసి పోడు పట్టాలివాలన్నారు. ఇందిర జల ప్రభ బోర్లకు కరెంట్, మోటారు సౌకర్యం కల్పించాలన్నారు. మటుకుంటా చెరువుకు మరమ్మతు, ఫారెస్ట్, రెవిన్యూ హద్దులు నిర్ణహించి గిరిజన మత్స్య సొసైటి ఏర్పాటు చేయా లన్నారు. భూటారం, ఎక్కెల, చింతలపాడు, గంటల కుంట గ్రామాలను కలుపుకొని గ్రామ పంచాయితీ చేయాలన్నారు. భూటారం ఏజెన్సీ గ్రామంలో గిరిజనేతరులు భూములను క్రయ, విక్రయాలు చేయరాధన్నారు. గిరిజనులు సాగు చేసుకొంటున్న రెవిన్యూ భూములకు పట్టాలు చేసి రైతు బంధు, బీమా లాంటి పథకాలు వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీవో కుమార్, కార్యదర్శి రమాదేవి, కులపెద్దలు సోయం కన్నయ్య, పెసా ఉపాధ్యక్షులు వెంకట నారాయణ, పెసా కార్యదర్శి సోయం లక్ష్మణరావు , ఇరిగేషన్ శాఖ నుండి బుచ్చి మల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కి ఘనంగా సన్మానం

జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను అభినందించిన మంత్రి సీతక్క



**మంగపేట నవంబర్27, ప్రభాతవార్త** రాష్ట్ర మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క చేతుల మీదుగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కి ఘనంగా సన్మా నించారు. ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్, రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ వారు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్నటువంటి సేవలను గుర్తించి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కి డాక్టరేట్ పట్టా, భారతీయ స్ఫూర్తి సేవ రత్న నేషనల్ అవార్డ్ వచ్చిన సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మరియు వారి బృందాన్ని అభినందించి వారికి సన్మానం చేశారు. అంతేకాకుండా జ్వాలా ట్రస్ట్ ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని దానికి సంబంధించి మా సహకారం ఎప్పుడు ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ జ్వాలా ట్రస్ట్ డాక్టరేట్ తీసుకోవడం ఈ అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉందని సీతక్క చేతులమీదుగా సన్మానం పొందడం చాలా ఆనందంగా ఉందని జ్వాలా ట్రస్ట్ కి సహకరించిన వారందరికి పేరుపేరునా శిరసు వంచి పాదాభివందనం తెలియజేస్తు ఈ డాక్టరేట్ ఈ అవార్డ్ మాకు ఇంకా బాధ్యత పెంచింది అని మమ్మల్ని ఎంతగానో ఆదరించి మాపై నమ్మకం తో సహాయం చేసి మమ్ముల్ని ఈ స్థాయికి తీసుకువచ్చి ముందుకు నడిపించిన అందరికీ మరియు ముఖ్యంగా పాత్రికేయులకు ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా వారికి అన్ని డిపార్ట్మెంట్ అధికారులకు అన్ని పార్టీల నాయకు లకు మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు మీ అందరిని ఎప్పటికి మర్చిపోమని ఇక ముందు కూడా మాకు ఎల్లవేళలా తోడు ఉండా లని ఒక కుటుంబంలా కలిసిమెలిసి మాతో ఇలాగే ప్రయాణం చేయాలని ఆపదలో ఉన్నవారికి మన జ్వాలా ట్రస్ట్ తరుపున ఎంతోమంది కి సహాయం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు మరియు జిల్లా మండల నాయకులు అంబేద్కర్ సంగం నాయకులు మండల పెద్దలు జ్వాలా ట్రస్ట్ బృందం పాల్గొన్నారు.

# బాలల బాల్యాన్ని బాల్య వివాహం చిదిమేస్తుంది

బాలల చట్టాలపై అవగాహన పెంచుకోవాలి.

ములుగు జిల్లా బాలల పరిరక్షణ అధికారి. జై ఓంకార్ ములుగు చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్, ఎం మహేందర్

**గోవిందరావుపేట ప్రభాతవార్త** బాలల బాల్యాన్ని బాల్య వివాహం చిదిమేస్తుందని, బాలల చట్టాలపై అవగాహన పెంచుకోవాలని,ములుగు జిల్లా బాలల పరిరక్షణ అధికారి జై ఓంకార్, చీఫ్ లీగల్ డిఫరెన్స్ కౌన్సిల్ ఎం మహేందర్ అన్నారు. బుధవారం మండలంలోని చల్వాయి గ్రామంలో బుసాపూర్ రోడ్డు ప్రక్కన ఉన్న కే జి బి వి. పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డి ఎల్ ఎస్ ఏ, ఆధ్వర్యంలో బాలల హక్కులపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డి ఎల్ ఎస్ ఏ. చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల.మహేందర్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్, మహేందర్ లు ఈ అవగాహన సదస్సును ఉద్దేశించి వారు మాట్లాడుతూ, గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాను సారం బాల్యవివాహాల నిర్మూలనకు మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,పోలీసు ఇతర అన్ని శాఖలు కలిసి కట్టుగా పనిచేయాలని ఆదేశాలు ఇవ్వడమైనదనిఅన్నారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వం బాల్యవివాహాల విముక్తి భారత్ నినాదంతో దేశవ్యాప్తంగా బాల్యవివాహాల పైన క్యాంపెయిన్ కార్యక్రమాన్ని మహిళా, శిశు సంక్షేమ శాఖ కేంద్ర మంత్రివర్యులు ఢిల్లీలో ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్తంగా బాల్య వివాహాల పైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాల గురించి బాలల పైన జరుగుతున్న లైంగిక నేరాలకు సంబంధించి అన్ని విషయాల పైన అందరికీ అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి సమస్యలు ఎదురైనా కూడా పరిష్కారం త్వరగా జరుగుతుంది, బాలలు విద్యార్థి దశలో మంచి అలవాట్లు, మంచి గుణాలు అలవర్చుకోవాలని, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, వాటిని సాధించాలని, బాలలు ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి కాల్ చేయాలని తెలిపారు. అనంతరము చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల.మహేందర్ మాట్లాడుతూ, బాలలపై జరుగుతున్న, ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ఉదాహరణలతోపాటు బాలలకు వివరిస్తూ పిల్లలందరికీ చట్టాల పైన అవగాహన కల్పించడం జరిగింది పిల్లలు వారి యొక్క ఉన్నత లక్ష్యానికి ఎదగాలంటే ఒక లక్ష్యాన్ని పెట్టుకొని మంచి స్థాయికి ఎదిగే విధంగా వారి ప్రవర్తనలో విధివిధానాలు మార్పులు చేసుకుంటూ ముందుకు వెళ్లాలని, గొప్ప స్థాయిలో ఉండాలని, బాలలు వారి హక్కులు, చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలాన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 వ సంవత్సరం నుండి అవగాహనకల్పించడంజరుగుతుందని, ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి కాల్ చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్, ఓ. వెంకటలక్ష్మి, టీచర్స్, సోషల్ వర్కర్ జ్యోతి, చైల్డ్ హెల్ప్ లైన్ నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.



## కేజీబీవీ మంగపేట స్కూల్ పరిశీలన

మంగపేట నవంబర్27, ప్రభాతవార్త,



మంగపేట మండల విద్యాశాఖ అధికారి రమాదేవి రమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగపేట మండల కేంద్రంతో ఉన్న కేజీబీవి పాఠశాలను ఎంఇఒ తనిఖీ చేశారు పరిసరాలను పరిశీలించారు. క్లీనింగ్, వంట గది, పరిశీలించడం జరిగింది భోజనం , వండటాన్ని పరిశీలించారు. వండిన వంటను రుచి ఏవిధంగా ఉంది, నాణ్యత ఉందా అని పరిశీలించారు. అక్కడ గదులను చూడడం జరిగింది, పదవ తరగతి విద్యార్థులకు 10జీపీఏ రావాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎక్కువ మార్కులు రావాలని వారికి సూచనలు చేయడం జరిగింది,

# విజ్ఞాన సృష్టికి వేదికగా మారిన సైన్స్ ఫెయిర్

నర్సంపేట, నవంబర్ 26, ప్రభాతవార్త

నర్సంపేట మండలం మహేశ్వరం శివాని పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో జరుగుతున్న సైన్స్ ఫెయిర్ రెండవ రోజు కూడా విద్యార్థుల ఉత్సాహం, సృజనాత్మకత, విజ్ఞాన పరంపరకు అద్దం పట్టింది. విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించి తమ శాస్త్రీయ నైపుణ్యాలను ఆవిష్కరించారు. సైన్స్ ఫెయిర్ రెండవ రోజు దాదాపు 92 పాఠశాలల నుండి 3000 మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు సందర్శించినట్లు వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ తెలిపారు. విజ్ఞాన సృష్టికి వేదికగా మారిన సైన్స్ ఫెయిర్ ఉత్సాహం మరియు ఉల్లాసం నిండిన వాతావరణంలో కొనసాగింది. విద్యార్థుల నైపుణ్యాలు, పరిశోధనాత్మక ఆలోచనలు, కొత్త ఆవిష్కరణలతో సైన్స్ ఫెయిర్‌కు ప్రత్యేక ఆకర్షణను తెచ్చాయి. ప్రాజెక్టులకు తోడు విద్యార్థులు సైన్స్ అంశాల ఆధారంగా కళా ప్రదర్శనలు, సైంటిఫిక్ స్కిట్స్ కూడా ప్రదర్శించారు. ఇది కార్యక్రమానికి మరింత ఉల్లాసాన్ని తీసుకువచ్చింది. సాంస్కృతిక కమిటీ కన్వీనర్ తేజావత్ జయ ఆధ్వర్యంలో విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా ప్రదర్శనలు ఇచ్చారు. ప్రాజెక్ట్ సమాజానికి ఉపయోగకరమా, ఆవిష్కరణ ప్రజలకు తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండగలదా, దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉన్నాయా, తదితర అంశాలను పరిశీలించి జడ్జిలు మార్కులను కేటాయించి ఉత్తమమైన వాటిని ఎంపిక చేస్తారని తెలిపారు. గురువారం జరిగే ముగింపు కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అధికారులు పాల్గొంటారని ఉదయం పూట సందర్శనలు వీక్షించవచ్చని, మధ్యాహ్నం నుండి ముగింపు సమావేశాలు ప్రారంభమవుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య, సైన్స్ ఫెయిర్ నిర్వహణ కమిటీ సభ్యులు పట్టాభి, శివాని పబ్లిక్ స్కూల్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, శివాని పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ రాహుల్ వర్మ, ప్రెస్ అండ్ పబ్లిసిటీ కమిటీ కన్వీనర్ ఎల్ సుధాకర్ రావు, కో కన్వీనర్ పిన్నింటి బాలాజీ రావు తదితరులు పాల్గొన్నారు.





# వసతి గృహాల విద్యార్థులకు క్వాలిటీ, క్వాంటిటీ పాటించాలి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

వసతిగృహాల విద్యార్థులకు అందించే మెనూలో క్వాలిటీ, క్వాంటిటీ పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్సి, బిసి బాలికల పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సౌకర్యాలు, సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు గీజర్లు ఏర్పాటు చేసి వేడి నీటిని అందించాలని కోరగా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే, టీ సౌకర్యం కల్పించడంతో పాటు, పోషకాహారం సరఫరా అందించేలా చూడాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని కోరగా, అవసరమైన అన్ని పుస్తకాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామని, కావల్సిన పుస్తకాలు వివరాలు జాబితా ఇవ్వాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఎంతమంది విద్యార్థులు ఉన్నారు, ఏమి చదువుతున్నారు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు నాణ్యతగా ఉండేలా చూడాలని, బియ్యం, సరుకులు నాణ్యత లేకుంటే తక్షణమే మార్చాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. ఎస్సి హాస్టల్‌లో సిసి కెమెరాను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ అధికారి శైలజ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమణా రావు, సహాయ బిసి సంక్షేమ అధికారి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ డా.శబరీష్ ఐపిఎస్

ఎస్సీ ఎస్టీ మహిళలపై జరిగే నేరాలను త్వరగా పరిష్కరించాలి.

రోడ్డు ప్రమాదలను నివారించడానికి తగు చర్యలను తీసుకోవాలి.

జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐ పి ఎస్

ములుగు, నవంబర్ 27 ప్రభాతవార్త :

ములుగు జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపీఎస్ గారు నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు ఈ నెలలో నమోదైన కేసుల వివరాలు పరిశీలించారు. మావోయిస్టు కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని చెప్పారు. సరిహద్దు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా వారిని నివారించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో సూచిక బోర్డ్స్ మరియు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు ద్వారా ప్రమాదాలు నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలి. శీది/శీగి మరియు మహిళలపై జరిగే నేరాలలో వీలైనంత త్వరగా విచారణ చేసి పరిష్కరించ దానికి తగిన చర్యలు తీసుకోవాలి. గంజాయి అమ్మిన వారిపై లేదా తరలించే వారిపై నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని మరియు ములుగు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తయారయ్యేందుకు తగిన కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం డీఎస్పీ ములుగు రవీందర్ సీఐ ములుగు శంకర్ సిఐ పస్రా రవీందర్ సిఐ ఏటూరునాగారం శ్రీనివాస్ సిఐ ఎస్ బి ఇన్స్పెక్టర్ అజయ్ సి సి ఎస్ సి ఐ రమేష్, వెంకటాపురం సి ఐ కుమార్ ఎస్ఐ ములుగు వెంకటేశ్వర్లు ఎస్సై వెంకటాపూర్ సతీష్ ఎస్సై పస్రా కమలాకర్ ఎస్సై తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి ఎస్సై ఏటూర్ నాగారం తాజుద్దీన్ ఎస్సై మంగపేట సురేశ్ ఎస్సై వాజేడు హరీష్ ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్ ఎస్సై వెంకటాపురం తిరుపతి ఎస్సై కన్నాయిగూడెం వెంకటేష్ డి సి ఆర్ బి ఎస్ ఐ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహం విముక్తి భారత్ కార్యక్రమం



భీమదేవరపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త:

మాజీ ప్రధాని పీవీ స్వగ్రామం వంగరలో బాల్య వివాహ విముక్తి భారత్ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం రోజున హనుమకొండ డిఎంహెచ్వో ఆదేశాల మేరకు వంగర ప్రభుత్వాసుపత్రి డాక్టర్ రుబీనా డాక్టర్ రెహమాన్ పీవీ రంగారావు గురుకుల విద్యాలయంలో బాలికలకు అవగాహన కల్పించడంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాల విరోధానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చిన్న వయసులోనే బాలికలకు వివాహం చేస్తే అనారోగ్యం, తో పాటు ప్రసూతి మరణాలు, శిశు మరణాలు, అధిక శాతం సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాలికలు పుస్తకాలు పట్టుకునే వయసులో పుస్తెలు మోయరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల విద్యార్థినిలు తోపాటు పాఠశాల సిబ్బందిఆసుపత్రి సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపికైన గూడూరు విద్యార్థులు



పాలకుర్తి, నవంబరు 27 ప్రభాతవార్త :

పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలోని తెలంగాణ గిరిజన గురుకుల బాలికల కళాశాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులు జనగామ జిల్లాలోని ధర్మకంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మినీ యూత్ జిల్లాస్థాయి టెన్నిస్, వాలీబాల్ ఆటల పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు హరిత సాధించారు. జిల్లా సెక్రటరీ మోహన్ ధర్మకంచ జడ్పీహెచ్ఎస్ పీడీ, ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో జరిగిన టెన్నిస్, వాలీబాల్ పోటీల్లో గురుకుల విద్యార్థులు, నవీన, నిఖిత, వెన్నెల, ఆరాధ్య, లక్ష్మీప్రసన్న, సాత్విక, ఐశ్వర్య, శివాని, వనిత, రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ రేణుక రాథోడ్, పీఈటీ సుస్మిత, ఉపాధ్యాయ బృందం ఎన్నికైన విద్యార్థులు అభినందించారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కార్పొరేటర్ గందె కల్పన నవీన్



ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ : వరంగల్ నగరం 28 డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఆధ్వర్యంలో నేడు నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు పిన్న వారి వీధి లోని కార్పొరేటర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో కంటి వైద్య నిపుణులచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించ బడుతాయని ఇందుకు డివిజన్ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తెలంగాణ ఆదర్శ పాఠశాలను పరిశీలించిన డిఇఓ వాసంతి

ప్రభాతవార్త ఎల్కతుర్తి

మండల కేంద్రంలో ఉన్న వివిధ పాఠశాలలను పరిశీలించిన డీఈవో వాసంతి ఈ సందర్భంగా పరిశీలించి అధ్యాపకుల తో విద్యార్థుల పరిస్థితులను తెలుసుకొనిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల పరిసరాలు, మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనంతోపాటు కూరగాయలన్నీ వండించి ఒకే విధానాన్ని పాటించవలని అన్నారు పాఠశాలకు సంబంధించిన వివిధ అంశాలను పరిశీలించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు అనేక సూచనలు చేసినట్లు ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలిపారు వారితోపాటు అధ్యాపకులు పాల్గొన్నారు అదేవిధంగా ముల్కనూరు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రహమాన్ , మెడికల్ హెల్త్ క్యాంప్ నోడల్ ఆఫీసర్ దుర్గాప్రసాద్ మొదలగు వారు పాల్గొని విద్యార్థుల భవిష్యత్తు అధ్యాపకులపై ఉందని సరైన పద్ధతిలో భోజనంతోపాటు విద్యాను అవలంబించాలని విద్యతోపాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించాలని సందర్భంగా అన్నారు



# మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేక కృషి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :**

జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నియంత్రణకు సమష్టి కృషి చేయాలని యువత, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు యువత బానిస కాకుండా అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా కళాశాలలు, పాఠశాల విద్యార్థి దశ నుంచి యువత మత్తుకు బానిసగా మారుతున్నదని మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో బాధ్యతగా పని చేయాలన్నారు. వాటిని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. ఏర్పాటుచేసి న 240 ప్రహరీ క్లబ్ ల ద్వారా విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు.డిసిపి రవీందర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నిరోధానికి పోలీసుశాఖ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని, గంజాయి సాగు, వినియోగం, రవాణాకు సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని వ్యవసాయ, అటవీ తదితర శాఖల అధికారులను కోరారు. గంజాయి సాగు చేయొద్దని ఏఈవోలతో రైతులకు అవగాహన కల్పించాలని, సాగుచేసే వారిపై కేసులు నమోదు చేసి వారి ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరికలు జారీ చేయాలన్నారు. ఎక్సైజ్ తదితర శాఖలకు పోలీసుశాఖ నుంచి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.



# పక్కాగా సర్వే వివరాలు నమోదు జరగాలి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే... సర్వే డేటా నమోదు తీరు పరిశీలన**



**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :**
పక్కాగా కులగణన సమగ్ర సర్వే సమాచార నమోదు జరగాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మెప్మా సమావేశ మందిరంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే డేటా నమోదు తీరును కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తమ సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమాచారం లో ఎలాంటి పొరపాట్లు కు ఆస్కారం లేకుండా జరగడానికి ఎన్యుమరేటర్లు ఆపరేటర్లు కలిసి సంయుక్తంగా నిర్వహిస్తారని ఈ మొత్తం అదనపు కమిషనర్ డిప్యూటీ కమిషనర్ లు పన్నుల అధికారి తో పాటు సూపర్ వైజర్ లు పర్యవేక్షిస్తారని ఒక్కో దరఖాస్తు డేటా నమోదు చేయడానికి కనీసం 10 నిమిషాల సమయం పడుతుందని నెట్ వర్క్ సమస్యలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని తొలి రెండు రోజులు డేటా నమోదు మందకొడిగా కొనసాగినా తరువాత పుంజుకుంటుందని కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేసి నగర పరిధి లో డేటా నమోదుకు బల్దియా ప్రధాన కార్యాలయం తో పాటు వివిధ ప్రైవేటు కళాశాలల్లో కుడా డేటా నమోదు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్ ఆర్వో షహాజాది బేగం, టీఎంసీ రమేష్ , ఐటీ మేనేజర్ రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రులను పరిశీలించిన డిఎండిహెచ్ఓ

**భీమదేవరపల్లి , ప్రభాతవార్త:**

ముకనూర్ ప్రాథమిక ప్రభుత్వాసుపత్రిని డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య పరిశీలించారు. బుధవారం రోజున ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఫార్మసీ ,ల్యాబ్, ఆసుపత్రి సేవలు గురించి పరిశీలించారు అనంతరం కొత్తకొండ లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లేబర్ రూమ్ ఫార్మసీ, ల్యాబ్, ఆసుపత్రి సేవలు ఆరోగ్య కార్యక్రమాలపై సమక్షం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రదీప్ రెడ్డి డాక్టర్ మోనిక హెల్త్ సూపర్వైజర్ రాజయ్య ఎంత అసిస్టెంట్లు స్టాఫ్ నర్సు లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# బాల్యవివాహాల నిరోధక చట్టంపై అవగాహన కలిగి ఉండాలి




**సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రతీ కుటుంబంలో బాల్యవివాహాలపై, బాల్య వివాహాల నిరోధక చట్టంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ తెలిపారు. జనగామ జిల్లాలోని పెంబర్తి గ్రామంలోగల తెలంగాణ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల, జూనియర్ కాలేజీ నందు స్వాప్ ఎన్జీవో సంస్థ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంయుక్తంగా బాల్య వివాహ విముక్త భారత్ అవగాహన సదస్సును స్వాప్ ఎన్జీఓ చైర్మన్ డాక్టర్ సాయిఅయ్యన్న ఆధ్వర్యంలో నిర్వహించగా సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ సదస్సు నుద్దేశించి ప్రసంగిస్తూ బాల్యంలో వివాహం చేసుకోవడం వల్ల శారీరకంగా, మానసికంగా ఎదుగుదల ఉండదని, చిన్న వయసులోనే అనారోగ్యాలకు గురవుతారని, అలాగే ప్రతీ కుటుంబంలో కూడా బాల్య వివాహాలపై 2006 బాల్య వివాహాల నిరోధక చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. జనగామ జిల్లాను బాల్య వివాహాలు లేని జిల్లా దిశగా అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. అలాగే విద్యార్థులనుద్దేశించి ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే జిల్లా కోర్టు ప్రాంగణంలో ఉన్న జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థకు ఒక తెల్లకాగితం పైన రాసి పంపిన లేదా సమాచారం ఇచ్చినా తక్షణమే తగు చర్యలు తీసుకుంటామని తెలియచేశారు. జిల్లా న్యాయసేవ అధికారి సంస్థ మీకు ఎల్లవేళలా రక్షణగా ఉంటుందని తెలియచేశారు. బాల్య వివాహం జరుగుతున్నప్పుడు పెద్దవాళ్లకు, ఉపాధ్యాయులకు, పోలీసులకు తెలియచేసిన తరువాత చివరగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు రావడం కన్నా మొదటిగా జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థనే ఉపయోగించుకోవాలని తెలియచేశారు. డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు బాలల హక్కులు, వారి బాధ్యతలు తెలుసుకుని భవిష్యత్ ఉన్నతంగా రూపొందించుకోవాలన్నారు. ప్రభుత్వం పిల్లలు అందించే సంక్షేమ కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని కోరారు. బాల్య వివాహం వల్ల జరిగే అనర్థాలు గురించి వివరించారు. బాల్యంలో విద్యపై ఆసక్తి కలిగి ఉండాలని, ప్రాపంచిక విషయాలపై దృష్టి పెట్టకుండా నిరంతరం లక్ష్యసాధన దిశగా కృషి చేయాలన్నారు. సమావేశంలో బాల్య వివాహ నిర్మూలనకు తమవంతు కృషిచేస్తామని అధికారులు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్పర్సన్ ఉప్పలయ్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎల్.రవికాంత్, చైల్డ్ హెల్ప్లైన్ కోఆర్డినేటర్ రవికుమార్, స్వాప్ ఎన్జీవో చైర్మన్ బండి సాయన్నగౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ రుక్సానా, స్వాప్ ఎన్జీవో జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ మనోజ్కుమార్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రవీందర్ సిబ్బంది, తబసుమ్, తరుణ్, పద్మ, లావణ్య, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

# వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

**నడికూడ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పరిశీలించిన డి.ఎమ్.హెచ్.ఓ డా.అల్లెమ్ అప్పయ్య**



**నడకూడ,ప్రభాతవార్త:**

బాల్య వివాహము ముక్తి భారత్ క్యాంపెయిన్లో భాగంగా బుధవారం నడికూడ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.అల్లెమ్ అప్పయ్య సందర్శించారు.బాల్య వివాహాలు, ఆడపిల్లల విషయంలో లింగ వివక్ష సాంఘీక దురాచాల విషయంలో ప్రజలని చైతన్యపరచాలని అధికారులను కోరారు.వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం ప్రాథమిక వైద్యం విషయంలో చాలా కృత నిశ్చయంతో ఉందని..వైద్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు.ఓ.పి పేషెంట్లకు డైలీ బిపి, దయాబెటిస్ టెస్టులు చేయాలని అన్నారు.లింగ వివక్షపై ప్రజలను చైతన్య చేయాలని అన్నారు.స్థానిక స్కూళ్లలో, గ్రామపంచాయతీ లలో ప్రజలను సమన్వయపరిచి ఆడపిల్లలపై జరుగుతున్న సాంఘీక అసమానతలను వివక్షతలను అరికట్టాలని కోరారు. ప్రజలు వ్యాది బారిన పడినవుడు వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో రాయపర్తి పిహెచ్సి గాని పరకాల సివిల్ హాస్పిటల్ గాని సంప్రదించి వైద్యం చేయించుకోవాలని సూచించారు. నడికూడ పల్లె దావఖాణ డా.సిరికొండ అనూహ్య,సిబ్బంది పాల్గొన్నారు.

# మాదిగలు ఐక్యతతో ఉండాలి

## అంబేద్కర్ ఒక ప్రపంచ చరిత్ర కారుడు..

**అంబేద్కర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు**

**ప్రభాత వార్త ఎల్కతుర్తి**



మండల కేంద్రంలో అంబేద్కర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు మాట్లాడుతూ అంబేద్కర్ ఇజం విధానాన్ని పరిశీలిస్తూ ఆయన రాసిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్క మాదిగ కులస్తుడే కాకుండా ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలకు సమానత్వాన్ని కోరుకున్న వ్యక్తిగత పరిశీలకుడు అంబేద్కర్ అని అన్నారు రాజ్యాంగాన్ని చదువుకొని ఆయన ఐడియాలజీ ని పాటిస్తూ తెలుసుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి మంగళవారం రోజున పెద్ద ఎత్తున హుస్నాబాద్ నియోజకవర్గంలో ఏడు మండలాలను కలియతిరిగి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రను తెలియపరచామని ఈ సందర్భంగా అన్నారు ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ అమలుకు వచ్చిన సందర్భంగా ప్రతి ఒక్క ఎస్సి, బీసీ మహిళలతో పాటు కాంగ్రెస్ వాదులు పండుగ వాతావరణం చేశారని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా వివిధ కులాస్తులు ఐక్యంగా ఉంటారని అన్నారు మా మాయిజం అంబేద్కర్ ఇజమని ప్రతి విషయాన్ని పరిశీలిస్తూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పోరాడుతూ ఉంటామని ఈ సందర్భంగా పత్రిక తో తెలియ చేసినారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల వీరాల తో పాటు నాయకులు తూముల సదానందం ఆర్య రాజు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాను బాల్య వివాహ రహితగా తీర్చిదిద్దాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లాను బాల్య వివాహ రహితగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. బుధవారం బాలల పరిరక్షణ విభాగం, స్కోప్ ఎన్జీవో ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కారానయలయంలో బాల్య వివాహ రహిత భారత్ క్యాంపెయినింగ్‌లో భాగంగా బాల్ వివాహ్ విముక్త్ భారత్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నవయసులోనే బాలబాలికలకు వివాహం చేయడం వల్ల వారి భవిష్యత్‌కు ఆటంకం కలుగుతుందని, బాల్య వివాహాల నిర్మూలనపై



ప్రతీ ఒక్కరిపై అవగాహన కల్పించాలని, అందుకు తగిన ప్రణాళికలు రూపొందించుకొని జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాల్లో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. బాల్య వివాహ నిర్మూలన జిల్లాగా మార్చాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. బాల్య వివాహాలపై ఫిర్యాదుచేయడానికి చైల్డ్‌హెల్ప్‌లైన్ నంబర్ 1098లో సంప్రదించాలని కోరారు. అలాగే సమాచారం తెలిపిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, సీడబ్ల్యుసీ చైర్‌పర్సన్ ఉప్పలయ్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎల్.రవికాంత్, పీఓసీ స్వప్నారాణి, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ రవికుమార్, స్కోప్ ఎన్జీఓ కో ఆర్డినేటర్ మనోజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.





## హిందూ చైతన్య రథయాత్రకు స్వాగతం

*తరిగొప్పుల, నవంబరు 27 (ప్రభాతవార్త) :*



ధర్మ జాగరణ హిందూ చైతన్య రథయాత్రలో భాగంగా బుధవారం మండలకేంద్రంకు చేరిన యాత్రకు ప్రజలు, తరిగొప్పుల భక్త బృందం ఆధ్వర్యంలో మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా ధర్మజాగరణ జిల్లా సంయోజక్ జీవిలికలపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణ హిందువులను మరింత చైతన్యం చేయడంతో పాటు ఐక్యత లక్ష్యంగా ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. హిందూ బంధువులు అందరూ యాత్రను విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో పొత్కనూరి లక్ష్మీనారాయణ, నెల్లుట్ల జగదీశ్వర్‌రావు, పుస్నూరి సోమేశ్వర్‌రావు, వద్లూరి రాజశేఖర్, నడిగోటు సతీష్, ఆవుల శ్రీనివాస్, మాధవరెడ్డి, పుప్పాల గట్టుమల్లు, రాంబ్రహ్మాచారి, రాజు,జిడిగం భిక్షపతి, వినేశ్,రవి, నాగరాజు, యాదగిరి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, నవంబరు 27 (ప్రభాతవార్త) :*



మార్కెట్‌కు రైతులు తీసుకవచ్చిన ధాన్యంను వేచి చూడకుండా తేమశాతం పరిశీలించి వెంటనే కాంటా పూర్తిచేసి ఓపీఎంఎస్‌లోనమోదు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. బుధవారం జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ యార్డును జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. ఈసందర్భంగా మార్కెట్‌లో రైతులు ఆరబోసిన ధాన్యం తేమశాతాన్ని పరిశీలించి ఎక్కువరోజులు రైతులు వేచి చూడకుండా తేమశాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కాంటా పూర్తి చేసి ఓపీఎంఎస్ లో నమోదు చేయాలన్నారు. ఇప్పటివరకు ఈ కేంద్రం ద్వారా జరిగిన కొనుగోళ్ల గురించి కలెక్టర్ నిర్వాహకులను వివరాలు అడగగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో 11,608క్వింటాళ్ల దొడ్డురకం ధాన్యంను 176మంది రైతులనుంచి కొనుగోలు చేసి మిల్లుకు పంపించడం జరిగిందని, అలాగే 1069.60క్వింటాళ్ల సన్నధాన్యం 22మంది రైతుల నుంచి కొనుగోలు చేసి మిల్లుకు పంపించడం జరిగిందని, రైతుల అందరికి కూడా సకాలంలో డబ్బులుకూడా చెల్లించడం జరిగిందని నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. ఈకార్యక్రమంలో డీసీఎస్ఓ సరస్వతి, డీఎం నరేందర్, డీటీసీఎస్ శ్రీనివాస్, ఐకేపీ సీసీ శ్రీనివాస్, కొనుగోలు కేంద్ర ఇన్‌చార్జి దేవేంద్ర, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌జైల్‌ను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

*జనగామ టౌన్, నవంబరు 27 (ప్రభాతవార్త) :*

జనగామలోని సబ్‌జైల్‌ను జనగామ జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ సబ్‌జైలులో ఉన్న ఖైదీలను జైలు సిబ్బంది ఏమైనా ఇబ్బందులకు గురిచేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మెయిల్ నర్స్ రోజు వస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కోర్టుకు హాజరువర్చమన్న రోజు ఖచ్చితంగా జైలు సిబ్బంది హాజరు పరుస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.రవీంద్ర, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఈ జోష్నా, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిలన ఆర్.శ్రీహరి, జెజెబీ మెంబర్ లలిత పాల్గొన్నారు.



## ప్రగతిశీల రైతులకు ఎన్‌పీఎస్ఎస్ శిక్షణ

*జనగామ టౌన్, నవంబరు 27 (ప్రభాతవార్త) :*



సెంట్రల్ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్ హైదరాబాద్ ద్వారా జనగామ జిల్లాలోని ప్రగతిశీల రైతులకు ఎన్‌పీఎస్ఎస్ మొబైల్ అప్లికేషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి రామారావు తెలిపారు. బుధవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ప్రగతి శీల రైతులకు ఎన్‌పీఎస్ఎస్ (నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టమ్) మొబైల్ అప్లికేషన్ ఉపయోగాలు, తెగుళ్ల నిర్వహణలో దాని ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఎన్‌పీఎస్ఎస్ యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, ఈ యాప్‌ను ఉపయోగించడం ద్వారారైతులు ఎలాంటి ఆలస్యం లేకుండా తెగుళ్లను సులభంగా గుర్తించవచ్చునని, తక్షణ నియంత్రణ చర్యలను అనుసరించవచ్చునని, ఇది పురుగుమందుల ఖర్చులు తగ్గిస్తుందని, తెగులును సకాలంలో నిర్ధారిస్తుందని, ఇది తెగులును సమర్థవంతంగా పర్యవేక్షించడానికి కూడా ఉపయోగపడుతుందని, రైతులు ఈ యాప్ ద్వారా తక్షణమే సలహాలను పొందుతారని, ఈ మొబైల్ అప్లికేసన్ యొక్క లైవ్ డెమోన్‌స్ట్రేషన్ కోసం క్షేత్ర సందర్శన నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్‌నుంచి ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు ఆర్.సునీత, వెంకటరెడినడ, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు బి.బసవన్నెప్ప, శ్వేత సూర్పుర్, సీఏపీఎంసీ అన్ని మండల ఎంఏఓలు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారిగా రమేష్

*జనగామ టౌన్, నవంబరు 27 (ప్రభాతవార్త) :*



జనగామ జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎం.రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందచేశారు. జీసీడీఓ గౌసియాబేగం, ఇతర సంబంధిత విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి కబడ్డీ సీనియర్ మహిళల ఎంపిక

*రఘునాథపల్లి, నవంబరు 27 (ప్రభాతవార్త) :*

మండలంలోని నిడిగొండ గ్రామ పరిధిలోని సెయింట్ పీటర్ ఫౌండేషన్ హైస్కూల్‌లో సీనియర్ మహిళల సెలెక్షన్స్ డిసెంబర్ 1వ తేదీన ఆదివారం ఉంటాయని, ఇక్కడ సెలక్షన్ ఐన మహిళలు డిసెంబరు 7 నుంచి 10 వరకు హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొంటారని కుమార్‌గౌడ్, కార్యదర్శి తోటకురి గట్టయ్య తెలిపారు. ఈ సెలక్షన్స్‌కు వచ్చేవారు ఉదయం 9గంటలకు రిపోర్టు చేయాలని, అదేవిధంగా 75కిలోల లోపు ఉండాలని తెలిపారు.

## దీక్ష దివాస్ విజయవంతం చేయాలి

*రఘునాథపల్లి, నవంబరు 27 (ప్రభాతవార్త) :*



ఈనెల 29న జనగామ జిల్లా యశ్వంతాపూర్ జిల్లా బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో జిల్లాపరిధిలో జరిగే దీక్షా దివాస్ విజయవంతం చేయాలని మండల కోఆర్డినేటర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్ పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ దీక్ష దివాస్ కార్యక్రమానికి భారీగాకార్యకర్తలు రావాలని, మండలంలో నాలుగు క్లస్టర్లుగా విభజించి క్లస్టర్ ఇన్‌చార్జిలను నియమించడం జరిగిందని, మండలం నుంచి సుమారు 300మంది ఈ కార్యక్రమానికి హాజరు అవుతారని తెలిపారు. సమావేశంలో వై.కుమార్, ముక్కపరుశరాములు, సృజన్‌కుమార్, రాజేందర్, హరీష్, రంజన్ పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణి

*పర్వతగిరి, నవంబర్ 27, (ప్రభాతవార్త)*

మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును లబ్దిదారులకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా నాయకుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధితులకు అందిస్తున్నామని శ్రీనివాస్‌నాయక్ అన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకునే ప్రభుత్వం ఇది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అని శ్రీనివాస్‌నాయక్ అన్నారు. పర్వతగిరి మండల ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని శ్రీనివాస్‌నాయక్ కొనియాడారు. అన్నారం పెద్దతండా గ్రామానికి చెందిన భుక్య భారతికి 44 వేల రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ గంగాధర్‌రావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్‌నాయక్, సీనియర్ నాయకులు కత్తుల ఐలయ్య, దూతతండా గ్రామ పార్టీ అధ్యక్షులు తిరుపతినాయక్, మూత్యతండా బూత్ కన్వీనర్ విజేందర్, నాయకులు దేవదాసు బానోతు నవీన్, ధరావత్ రాజునాయక్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వ్యాయామ క్రీడల్లో బాలాజీ విద్యార్థుల పతకాల పంట

నర్సంపేట, నవంబర్ 27, ప్రభాతవార్త

వ్యాయామ క్రీడల్లో బాలాజీ విద్యార్థులు పతకాల పంట సాధించారు. శారీరక, మానసిక ఆరోగ్యం సరిగా ఉన్నప్పుడే జీవితం ఉత్తమంగా, ఉన్నతంగా ఉంటుందని శారీరక ఆరోగ్యం కొరకు ఆటలు ఆడటం అత్యుత్తమ మార్గమని బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ అండ్రు రాజేంద్రప్రసాద్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో బాలాజీ టెక్నో స్కూల్‌కు చెందిన 20మంది విద్యార్థులు పతకాలు సాధించి చరిత్ర సృష్టించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు మాట్లాడుతూ లాంగ్ జంప్, జావలిన్ త్రో, రన్నింగ్, స్టాండింగ్ బ్రాడ్ జంప్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులలో 8




గోల్డ్ మెడల్స్, 6 సిల్వర్ మెడల్స్, 6 బ్రాంజ్ మెడల్స్‌ను కైవసం చేసకున్నారన్నారు. అండర్ 12 ఇయర్స్ విభాగంలో బి.హర్షవర్ధన్ లాంగ్ జంప్‌లో, జే.హరిణి జావన్ త్రోలో, అండర్ టెన్ ఇయర్స్ విభాగంలో జావలిన్ త్రోలో, చరణ్ 100 మీటర్స్ మరియు 300 మీటర్స్ రెండు విభాగాలను గోల్డ్ మెడల్స్ సాధించారు. జావలిన్ త్రోలో బి.అఖిల్, స్టాండింగ్ బ్రాడ్ జంపింగ్‌లో గౌతమ్ గోల్డ్ మెడల్స్ సాధించారన్నారు. ఆటలు జీవితానికి ఉత్సాహంతో పాటు ధైర్య సాహసాలను కూడా నేర్పిస్తుందని జీవితంలో ఎదురయ్యే కష్టాలని ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొని శక్తిని కూడా ప్రసాదిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆటల్లో తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు భవానిచంద్, వినోద్, గోపి, శ్రీకాంత్, పార్వతి, సుమలతలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రియాజుద్దీన్, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనముల బహిరంగ వేలం

నర్సంపేట, నవంబర్ 27, ప్రభాతవార్త

గురువారం రోజున జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి వరంగల్ రూరల్ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు ఏఈఎస్ మురళీధర్ సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనముల బహిరంగ వేలం నిర్వహించబడుతుంది అని నర్సంపేట ఎక్సైజ్ సీఐ ఆర్.నరేష్ రెడ్డి తెలిపారు. కావున ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నర్సంపేటలో ఉదయం 9గంటలకు హాజరు కావలసి ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

-ఎంఈఓ సరళ

చెన్నారావుపేట, నవంబర్ 27, ప్రభాతవార్త



పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని ఎంఈఓ బైరి సరళ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు సందర్భంగా ఎం.ఆర్.సి కార్యాలయంలో పునరుత్పాదక శక్తి వనరులు అంశంపై విద్యార్థులకు మండల స్థాయిలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు పోటీ పరీక్షల్లో పాల్గొనాలని తెలిపారు. ఈ వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి కె.జి.బి.వి పాఠశాల నుండి డి.స్వాతి, ద్వితీయ బహుమతి ఉప్పరపల్లి హైస్కూల్ నుండి ఏ.సాత్విక, తృతీయ బహుమతి కె.జి.బి.వి పాఠశాల నుండి బి.స్రవంతి గెలుపొందారు. ఇట్టి విద్యార్థులు ఈనెల 29న శంభునిపేట హైస్కూల్‌లో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనాలని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలేపల్లి రవి, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, యశోద, ఎంఆర్‌సి సిబ్బంది స్వప్న, సీఆర్పిలు సంపత్, స్వామి, మరియు బాలు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా తయారీ స్థావరాలపై దాడులు

నెక్కొండ, నవంబర్ 27 ప్రభాతవార్త



మండలం లోని హరిచంద్ర నాయక్ తండాలో అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ మహేందర్ గుడుంబా స్థావరాలపై బుధవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గుడుంబా తాయారి దారులైన జాటోతు రవి కేసు నమోదు చేసి 400 లీటర్ల పానకం, 20 లీటర్ల గుడుంబాను ధ్వంసం చేసినట్లు వారు పేర్కొన్నారు. ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారికి ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుందని వారు హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్ఐతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో దివ్యపడిపూజ

నర్సంపేట, నవంబర్ 27, ప్రభాతవార్త



స్థానిక నర్సంపేట పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధశంకర్, ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్య పడిపూజ దాత దొడ్డ ఉపేందర్ అనసూర్య కుమారులు కుటుంబ సభ్యులు ఆలయ నిత్య అర్చకులు దివ్య పడిపూజ కార్య నిర్వాహకులు శ్రీదేవీష్‌మిశ్రా పూజా కార్యక్రమంలో ఆలయం నుండి దాతలు నూతన వస్త్రాలు ధరించి దొడ్డ రవీందర్- రాధిక దంపతుల కుమారులు అల్లుడు అయితు కార్తిక్ సుప్రీతలు స్వామివారి విగ్రహాన్ని శిరస్సుపై ధరించి భాజాభజంత్రీలతో పదినెట్టాంబడిపై స్వామివారి విగ్రహాన్ని ఆసీనులు చేయగా విగ్నేశ్వరుని నామస్మరణతో ఆలయ చైర్మన్ జ్యోతి ప్రజలనతో దాతల శిరస్సుపై కలుషాలు ధరించి పూజనిర్వహణలో స్వామి వారికి అభిషేకాలు చేస్తూ చందన అభిషేకం, విభూతభిషేకంతో గానామృత కీర్తనలతో పట్టు వస్త్రాలతో స్వామివారిని అలంకరణ ప్రియుడుగా చేయగా దాతలు శిరస్సుపై స్వామివారి నేవైద్యం తీసుకువస్తూ స్వామివారికి సమర్పించగా మాలదార స్వాములకు భక్తులకి మహాన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు అడ్డగట్ట మాధవి-రాజేందర్ దంపతుల కుమారుడు మహేష్‌కుమార్, అయినాల కల్పన గిరిధర్, సట్ల శ్రీలత రాజేందర్‌గౌడ్ దంపతుల కుమారుడు సాయికిరణ్ జన్మదినం పాశుక్, నవత రమేష్, పబ్బా దీప్తి, సదాశివుడు, ధరమ్‌సోతు కళమ్మ, బాలునాయక్, పబ్బా దీప్తి, సదాశివుడు, ధరమ్‌సోతు కళమ్మ, బాలునాయక్, కేడిల్ పిల్లల హాస్పిటల్ నర్సంపేట డా.అరుణ్ ఎలుగోయలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని మోపా రాష్ట్ర కమిటి పరామర్శ

దుగ్గొండి, నవంబర్ 27, ప్రభాతవార్త



మండ లంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన ఓరుగంటి కవిత గత రెండు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాదపడుతూ బుధవా రం మృతి చెందారన్నారు. ప్రార్థీవ దేహానికి మోపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర వ్యావస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్‌ముదిరాజ్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కడు పేదరికంలో బీద స్థితిలో ఉన్న కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి పులి చిరంజీవి ముదిరాజ్, ఓరుగంటి తిరుపతి, కుమారస్వామి, బండారి రాము, అశోక్, నాగమల్ల శ్రీకాంత్, కోళ్ల రమేష్, ననుమాస సమ్మయ్య, బండారి యుగేందర్, ప్రతాప్, సతీష్, బోళ్ల రవి, నర్సింహరాములు, విష్ణు, నాగరాజు, కొమురయ్య పాల్గొన్నారు.




నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## సాధారణ భక్తునిగా ఆలయ కమిటీ చైర్మన్ అయప్ప మాలధారణ

-దేవాలయ అభివృద్ధి కోసం మాలాధారణ రుసుము చెల్లింపు

నర్సంపేట, నవంబర్ 27, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని శ్రీధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాలాదారణ తీసుకునే భక్తుల సంఖ్య రోజు రోజుకు పెరుగున్నది. దేవాలయ అభివృద్ధి కోసం మాలాదరణ చేసుకుని భక్తుల నుండి టోకెన్ ఆనవాయితీ ఈ దేవాలయంలో కొనసాగుతున్నది కాగా కాగా శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్‌గుప్తా బుదవారం దేవాలయంలో అయప్పమలాదారణ దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. దేవాలయ ట్రస్ట్ చైర్మన్ అయినప్పటికి ఒక సాదారణ భక్తునిగా రుసుము చెల్లించి మాలాదారణ అయ్యప్ప దీక్ష తీసుకోవడం పట్ల పలువురు భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా మాలధారణ చేయగా ఆలయ గురుస్వాములు బొట్ల నాగరాజు, రాయసాబ్, సంజీవరావు, శ్రీనివాస్‌గౌడ్‌లు అభినందించారు.

## ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి దివాలకోరు బుద్ధి ప్రజలకు తెలియదా

-కాంగ్రెస్ నాయకుడు పాల్వాయి రవికుమార్

నర్సంపేట, నవంబర్ 27, ప్రభాతవార్త

ఖానాపురం పిఏసిఎస్ చైర్మన్ ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ దివాళకోరుబుద్ధి నర్సంపేట డివిజన్ ప్రజలందరికి తెలుసని పదేండ్ల కాలంలో అక్రమ రియల్‌దందాతో కోట్లకు పడుగలెత్తి నేడు కాంగ్రెస్ నాయకులు అక్రమ కేసులు పెట్టి వేదిస్తున్నారనడం ఆయన దివాళ కోరుబుద్ధికి నిదర్శనం అన్నారు. పదేండ్ల టిఆర్ఎస్ పాలనలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని అధికారులను అడ్డంపెట్టుకొని వారిని డబ్బులతో లొంగదీసుకొని నానా ఇబ్బందులకు గురిచేసి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ, అసైన్డ్ భూములను దర్జాగా ఆక్రమించుకొని ఎలాంటి అనుమతులు లేకుండా రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసి పేదల రక్తం తాగి కోట్లకు పడుగలెత్తింది నిజం కాదా అని అన్నారు. పట్టణ శివారు సాయి రియల్‌ఎస్టేట్ పేరుతో వెంచర్‌చేసి అందులో కొంత భాగమైన దళితుని భూమిని కలుపుకొని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నది నిజం కాదా అని అన్నారు. దళితులను భయబ్రాంతులకు గురి చేసి అక్రమంగా భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా సబ్ రిజిస్టార్‌ను సైతం బెదిరించి సర్వే నెంబర్లు తారుమారు చేసి సవరణ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు ఇటీవల బయటపడింది నిజం కాదా అని అన్నారు. ఆక్రమణ గురైన భూమిపై దళితుడు కోర్టుకు వెళ్లి ఉత్తర్వులు తెచ్చుకొని, సర్వే చేయించి నిజాన్ని బయటపెట్టినప్పటికి రామస్వామి ఆ దళితుడిని బెదిరించడం అందరికి తెలిసిన విషయమని అన్నారు. ప్రభుత్వ, అసైన్డ్ భూములపై కన్నేసి అనుమతులు లేకుండా పేద ప్రజలను దగా చేసి కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడని ఇప్పటికైనా రామస్వామి తన అసత్య ప్రచారాలను మానుకోకుంటే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు.

# రైతులకు ఆధ్యాత్మిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు విస్తృతంగా అవగాహన

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

వ్యవసాయంలో రైతులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహణలో సహకార సంఘాలు చాలా కీలకమని జిల్ల కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయ సమవేశపు హాలులో బహుళ ప్రయోజన సహకార సంఘాల ఏర్పాటుపై రెవెన్యూ సహకార, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశు సంవర్ధక, వరంగల్, కరీంనగర్ డిసిసిబి డిజిఎం, ఎజిఎంలతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలు, రైతుల సంక్షేమం కోసం నూతన బహుళార్ధ మత్స్య, గొర్రెల పెంపకందారులు, వ్యవసాయ, ఉద్యాన, కల్లుగీత కార్మికులు, మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 8 నూతన బహుల ప్రయోజన సహకార సంఘాలు ఏర్పాటుకు అవకాశం ఉందని ఆయన ఉందని ఆయన సూచించారు. జిల్లాలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో 123, జిల్లా సొసైటీ1లో మత్స్యకారుల సంఘాలున్నాయని తెలిపారు. అలాగే పశు సంవర్ధక శాఖ పరిధిలో 154, వ్యవసాయ శాక పరిధిలో 8 రైతు ఉత్పత్తి సంఘాలు ఉన్నట్లు పేర్కొన్నారు. పేర్కొన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు ఇన్‌పుట్ సబ్బిడీలు అందించి రైతుల ఆర్థికాభివృద్ధికి సహకారాన్ని అందించేందుకు బహుళ ప్రయోజన సహకార సంఘాలు ఏర్పాటు అవశ్యత ఉందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుత సహకార శాఖ ఆధ్వర్యంలో 10 సహకార సంఘాలు ఉన్నాయని, అదనంగా 8 బహుళ ప్రయోజన సహకార సంఘాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు సకాలంలో అవసరమైన సేవలు అందించడంలో సహకార సంఘాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వ్యవసాయానికి సంబంధించిన ఇన్పుట్ సబ్సిడీలు, క్రెడిట్ సౌకర్యాలు అందించడం ద్వారా రైతులు ఆర్థికంగా బలపడతారని కలెక్టర్ తెలిపారు. ఈసంఘాల ద్వారా అందించే సబ్సిడిలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం సహకార సంఘాలు ఏర్పాటు వల్ల ఎక్కువ మంది వ్యవసాయ అనుబంధ రంగాలకు సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సహకార బ్యాంకులను బలోపేతం చేయడం ద్వారా ఆర్బీఐ తమ వినియోగదారులకు డోర్-స్టెప్ బ్యాంకింగ్ సేవలను అందించడానికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ మావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సహకార శాఖ అధికారి వాల్యానాయక్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఉద్యానవన శాకాధికారి సంజీవరాఉవ, పశుసంవర్ధక శాఖ అధికారి డా కుమారస్వామి, మత్స్య శాక అధికారి అవినాష్, కరీంనగర్ డిసిసిబి డిజిఎం బ్రహ్మానందరావు, వరంగల్ డిసిసిబి ఎజిఎం స్రవంతి, నాబార్డు డీడీఎం రవి తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించేందుకు ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

మహాముత్తారం, నవంబర్ 27, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని కొనంపేట, మహాముత్తారం మండలంలోని మీనాజీపేట ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించేందుకు ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలను ఆదేశించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, సమయానికి పంట కొనుగోలు చేసిన ధాన్యం ట్యాగ్ చేసిన మిల్లులకు పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, వ్యవసాయ అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వితరణ

మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్27 :

మణుగూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ నల్గొండ జిల్లా డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ మదన్‌మోహన్ రేపాల మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, జడ్పీ హైస్కూలు విద్యార్థులకు రూ.25వేల విలువగల క్రీడాసామాగ్రిని వితరణగా అందజేసినట్లు బుధవారం తెలిపారు. మణుగూరు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు నల్లగట్ల సత్యప్రకాష్, చార్టర్డ్‌ప్రెసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు, మీరాహుస్సేన్, తారా ప్రసాద్, చంద్రమోహన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈపీ ఆపరేటర్లకు టైమ్‌బాండ్ ప్రమోషన్ పాలసీ అమలుచేయాలి

**- సింగరేణి డైరెక్టర్(పీపీ అండ్ (పా))కు ఈపీ ఆపరేటర్ల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్27 :

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఈపీ ఆపరేటర్లకు టైమ్‌బాండ్ ప్రమోషన్ పాలసీ అమలుచేయాలని కోరుతూ బుధవారం మణుగూరు ఏరియా ఈపీ ఆపరేటర్ల ఆధ్వర్యంలో సంస్థ డైరెక్టర్ డైరెక్టర్(పీపీ అండ్ (పా)) వెంకటేశ్వరరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈపీ ఆపరేటర్ల నాయకులు సాసర్‌పాష, పాపారావు, పూనెం కాంతారావు, రవిశంకర్, హరిప్రసాద్, వేణు, రాకేష్, నరేష్, శేఖర్, క్రాంతికుమార్, అనిల్, మల్లేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం కార్యవర్గ సభ్యుల సమావేశం

అశ్వాపురం, నవంబర్ 27, ప్రభాతవార్త.

మండల మున్నూరుకాపు సంఘం కార్యవర్గ సభ్యుల సమావేశం బుధవారం మండల ఉపాధ్యక్షుడు కాసరబాధ రాముల ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సమావేశం లో మండల అధ్యక్షుడు కమటం వేంకటేశ్వరరావు మాట్లాడుతూ సంఘ జమ ఖర్చులను సభ్యులకు వివరించారు. కుల సర్టిఫికెట్లు, 2025 సంఘం క్యాలెండర్ లకు సంబంధించి ఏకగ్రీవ తీర్మానం చేసి, భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించారు. ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు ఊసా అనిల్, కమటం సురేష్, నరేష్, తోట నర్సయ్య, రాగం మల్లయ్య, ఆవుల రవి, పడిదం శ్రీను, కోసూరి సతీష్ పాల్గొన్నారు



## ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన సేవలు అందించాలి

**సమగ్ర కుటుంబ సర్వే సమాచారం**

**తప్పులు లేకుండా నమోదు చేయాలి**

**ఐటిడిఏ పి ఓ రాహుల్**

పినపాక ప్రభాతవార్త, నవంబర్ 27.

ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన సేవలు అందించాలని ఐటిడిఏ పి ఓ బి రాహుల్ వైద్యులకు సూచిం చారు. మండలంలో బుధవారం పర్యటించిన ఆయన మండల కేంద్రంలో రైతు వేదికలో జరుగుతున్న సమాచార నమోదు ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించారు. సమగ్ర కుటుంబ సర్వేలో సమాచారం నమోదు ప్రక్రియ కీలకమని, నమోదు చేసేటప్పుడు ఎటువంటి తప్పులు లేకుండా చూడాలని ఐటిడిఏ పిఓ రాహుల్ అధికారులను ఆదేశించారు. నవంబర్ 30వ తేదీలోపు నమోదు ప్రక్రియ పూర్తి అయ్యే దిశగా అధికారులు కసరత్తు చేయాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ పి ఓ ప్రభుత్వ ఆసుపత్రులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు, రోగులకు మెరుగైన వైద్య సేవలను వైద్యసిబ్బంది అందించాలని వైద్యురాలు దుర్గాభవానికి సూచించారు. ఆదివాసి గిరిజన గ్రామాలలో వైరల్ జ్వరాలు, జలుబు, దగ్గు, డెంగ్యూ మలేరియా వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి స్థానికంగా ఉంటూ గిరిజనులకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వచ్చే రోగుల పట్ల ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల మర్యాద పూర్వకంగా ఉంటూ వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. వైద్యాశాలలో పలు రిజిష్టర్‌లను అయన పరిశీలించి, మందుల నిల్వలను, వాటికి సంబందించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపిస్తున్న శాంపిల్స్, విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా కేసులపై ఆరా తీశారు. ప్రతి రోజు ఎంత మంది రోగులు వస్తున్నారు, వారికి వైద్యసేవలు, వైద్య పరీక్షలు ఎలా అందిస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిడివో రామ కృష్ణ, తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపిఓ వెంకటేశ్వరరావు, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పీఎసిఎస్‌లో అవినీతిపై డీసీవోకు ఫిర్యాదు

పర్వతగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త




మండలంలోని చౌటపల్లి పీఎసిఎస్‌లో జరిగిన అవినీతిపై వరంగల్ డీసీవోకు ఆర్ఎస్పీ నాయకులు ఫిర్యాదు చేశారు. పీఎసిఎస్‌లో చైర్మన్, వైస్ చైర్మన్ కుమ్మక్కై ప్రభుత్వం నుండి వచ్చిన నిధులలో అవినీతి అక్రమాలకు పాటుపడ్డారని, వరంగల్ డీసీవోకు 10మంది డైరెక్టర్స్ గత నెల 28వ తేదిన చేసిన ఫిర్యాదుపై వరంగల్ డీసీవో తక్షణమే సమగ్ర విచారణ జరిపించి చైర్మన్ వైస్ చైర్మన్‌లపై చర్యలు తీసుకోవాలని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కారయదర్శి వల్లందాస్‌కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటపల్లి పిఎసిఎస్‌లో అవినీతి అక్రమాలపై వరంగల్ డీసీవోకు డైరెక్టర్స్ ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్నా ఇంత వరకు విచారణ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నట్లుగా అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వరంగల్ డీసీవో వెంటనే స్పందించి ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం సహకార సంఘముల చట్టం ప్రకారం 51 సెక్షన్ ఎంక్వేరీ చేసి జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి రైతుల సొమ్మును దుర్వినియోగం చేసి చైర్మన్ వైస్ చైర్మన్ నుండి రికవరీ చేసి చైర్మన్ వైస్ చైర్మన్‌లను పదవుల నుండి తొలగించి వాస్తవాలు ప్రజల ముందు ఉండే విధంగా వరంగల్ డీసీవో వరంగల్ డీసీవో శ్వేత పత్రం ద్వారా ప్రజలకు తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ అందజేత

అశ్వాపురం నవంబర్ 27, ప్రభాతవార్త.

లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం ఆధ్వర్యంలో బుధవారం పి ఎం జె ఎఫ్ లయన్ రేపాక మదన్మోహన్ యూత్ ఎంపవర్మెంట్ అండ్ ట్రైనింగ్స్ చైర్ పర్సన్ చేతుల మీదుగా మల్లెల మడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సింగం శ్రీధర్, ప్రధానోపాధ్యాయుడు గోపీ వరప్రసాద్, లయన్స్ క్లబ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజంలో స్త్రీ,పురుషులిద్దరూ సమానమే

**-డిప్యూటి మాస్‌మీడియా అధికారి కొప్పు ప్రసాద్**



మహబూబాబాద్,నవంబర్27,(ప్రభాతవార్త): సమాజంలో స్త్రీ,పురుషులిద్దరూ సమానమే అని ఆడపిల్లల లోటు సమాజానికి చేటు అని డిప్యూటి మాస్‌మీడియా అధికారి కొప్పు ప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక శ్రీచైతన్య పారామెడికల్ ఒకేషనల్ కళాశాలలో నిర్వహించిన పిసిపియన్‌డిటి చట్టంపైన ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో వారు మాట్లాడుతూ నేడు అన్ని రంగాల్లో స్త్రీలు పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారన్నారు. అయినా ఆడశిశువుల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉందని అన్నారు. చాలా దేశాల్లో స్త్రీ సంఖ్య కంటే పురుషుల సంఖ్య అధికంగా ఉందన్నారు. దేశంలో ఒక్క కేరళ తప్పా మిగిలిన అన్ని రాష్ట్రాల్లో స్త్రీల సంఖ్య పురుషుల కంటే తక్కువగా ఉందన్నారు. దీనికి తోడు పుట్టబోయేది ఆడ శిశువు అని తెలుసుకొని భ్రూణహత్యలకు పాల్పడడం విచారకరం అన్నారు. నేటి ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని మంచి పనులకు ఉపయోగించుకోవాలని కొందరు మాత్రం అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ సాంకేతిక విజ్ఞానాన్ని దుర్వినియోగం చేసుకుంటున్నారని విమర్శించారు. దీనిని అరికట్టేందుకు ప్రభుత్వం లింగ నిర్ధారణ ఎంపిక నిషేధ చట్టాన్ని తీసుకొచ్చిందని గుర్తుచేశారు. ఎవరైనా ఈ చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మోజెస్, వెంకటేశ్వర్‌రాజు, తిరుమల దాస్, సబ్‌యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## 29న గాంధీభవన్‌లో సన్మాన కార్యక్రమం



మహబూబాబాద్ టౌన్,నవంబర్27,(ప్రభాతవార్త): తెలంగాణ టిపిసిసి అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌కు ఈ నెల 29న గాంధీభవన్‌లో సన్మాన కార్యక్రమం ఉంటుందని టిపిసిసి రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ తెలిపారు. బుధవారం జిల్లా ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ బోడ రవికుమార్‌తో కలసి మాట్లాడుతూ ఈ సన్మాన కార్యక్రమానికి ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్‌లు, వైస్‌చైర్మన్‌లు సకాలంలో హాజరై సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి చెందిన వి.హన్మంతరావు, కే.కెశవరావు, పొన్నాల లక్ష్మయ్య, డి.శ్రీనివాస్‌లకు పీసిసి అధ్యక్ష పదవులు ఇచ్చి గౌరవించి బిసివర్గాలకు పెద్దపీట వేశారన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు సముచిత స్థానం దక్కుతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. తెలంగాణలోని ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైని అన్నారు.

## 29న గణిత టాలెంట్ టెస్ట్

మహబూబాబాద్ రూరల్,నవంబర్27,(ప్రభాతవార్త): గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 29న మధ్యాహ్నం 2గంటలకు పదోవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మండలస్థాయి గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు టిఎంఎఫ్ జిల్లా అధ్యక్షుడు తాడూరు మాధవాచారి తెలిపారు. అదేవిధంగా డిసెంబర్ 11న తొర్రూరులోని మాటేడు హైస్కూల్లో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలోని హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, గణిత ఉపాధ్యాయులు ప్రతి మీడియం నుండి ముగ్గురు చొప్పు విద్యార్థులకు గణిత టాలెంట్ టెస్ట్‌లో పాల్గొనే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శ్రీరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సోమయ్య, లింగమూర్తి, సతీష్‌రెడ్డి, శ్రీనివాసరావు, సురేష్‌కుమార్, రవి, నర్సింహచారి, శ్రీను, చౌహాన్, సీతారాములు, భద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ ఆర్థికసాయం

బయ్యారం,నవంబర్27,(ప్రభాతవార్త):



బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక గంగాబజార్ నిరుపేద కుటుంబానికి చెందిన బట్టు రాందాస్ తీసమణి బట్టు రమ గత వారం రోజుల నుండి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుందని సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్పందించిన ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ నరేష్ మానవతాదృక్పథంతో వారి కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లావ్యాప్తంగా ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తూ ఎంతోమందికి అండగా నిలుస్తున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ సిబ్బంది రంజిత్, గంగాబజార్ వాసులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## సర్వ శిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలి



మరిపెడ,నవంబర్27,(ప్రభాతవార్త): కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లోని ఉపాధ్యా యులు, ఉద్యోగులకు సుప్రింకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మరిపెడ మండల అధ్యక్ష, కార్యదర్శులు లింగానాయక్, ప్రభాకర్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని కేజీబీవి పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో ప్లకార్డులు చేతబట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో జీవితాలు గడుపడం రోజు భారం అవుతుందన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అందుకుంటున్నాయని పనిభారం ఎక్కువ అవుతున్న జీతాలు పెరుగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు శ్రమదోపిడికి గురవుతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి కనీస వేతన ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జనార్ధనాచారి, ప్రభాకర్, నెహ్రు, గోవర్ధన్, ప్రసాదరావు, మాధవి, ఉప్పలమ్మ, జ్యోతి, శ్రీలత, రమ, భవాని, పద్మ, ఉమాదేవి, కనకలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవి టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక





మహబూబాబాద్ రూరల్,నవంబర్27,(ప్రభాతవార్త): కేజీబీవి విభాగంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్.స్వరూప, ప్రధాన కార్యదర్శిగా షేక్ మున్ని, జిల్లా కోశాధికారిగా బి.జ్యోతి, ఉపాధ్యక్షులు శారధ, విజయ, నీలిమ, సాల్కు, స్వప్న, వసంత, శ్రీలత, కార్యదర్శులుగా స్వర్ణలత, విమల, రిజిత, పార్వతి, రమాదేవి, కల్పన, లలితలను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో కేజీబివి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంకై పోరాడుతామన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

కురవి,నవంబర్27,(ప్రభాతవార్త):



మండలంలోని తట్టుపల్లి గ్రామం భంగ్యతండాకు చెందిన నవీన్‌నాయక్‌కు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అంబటి వీరభద్రంగౌడ్ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్‌నాయక్, లాలానాయక్, బస్వ మని తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## మానుకోట జెసిని కలసిన సొసైటి చైర్మన్



బయ్యారం,నవంబర్27,(ప్రభాతవార్త): ఇటీవల మహబూబాబాద్ జిల్లా అధనపు కలెక్టర్‌గా వచ్చిన కె.వీరబ్రహ్మాచారిని బుధవారం బయ్యారం పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ వైస్‌చైర్మన్ బిజ్జ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## ఫార్మసీ కళాశాలలో సీట్ల భర్తీకై ధరఖాస్తుల ఆహ్వానం

**-ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ స్వప్నారెడ్డి**



మహబూబాబాద్,నవంబర్27,(ప్రభాతవార్త): మున్సిపాలిటి పరిధిలోని అనంతారం వద్ద ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా ఫార్మసీ కళాశాలలో 2024-25విద్యా సంవత్సరానికి గాను బిఫార్మసి కోర్సులో మిగిలిపోయిన సీట్లకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.స్వప్నరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిజిఈఎపిసెట్-2024లో క్వాలిఫై అయిన విద్యార్థినిలు డిసెంబర్ 12న ఉదయం 10గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్, ర్యాంకు కార్డుతో స్పాట్ అడ్మిషన్‌కు హాజరుకావాలని సూచించారు. కళాశాల నోటీసు బోర్డులో సీట్ల ఖాళీల వివరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీట్లు కేటాయించిన విద్యార్థినిలు ప్రాసెసింగ్ రుసుం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని అర్హత గల విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## వ్యాదినిరోదక టీకాలు వేయించాలి

**-సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్**



మహబూబాబాద్ అగ్రికల్చర్,నవంబర్27.1 జిల్లాలో వ్యాది నిరోదక టీకాలు వేయించాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక ఇందిరానగర్ కాలనీలో నిర్వహిస్తున్న సబ్‌సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణి స్త్రీలను వెంటనే నమోదు చేసుకొని మొదటి విడత టీకాను ఇప్పించాలన్నారు. గర్భవతి అయిన నాటి నుండి ఆకుకూరలు, పండ్లు, తగు మోతాదులో తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. నార్మల్ డెలివరీ అయ్యేలా ఎక్సైర్‌సైజులు చేయించాలన్నారు. అలాగే పుట్టిన పిల్లలకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే ఇవ్వాలన్నారు. అదేవిధంగా సమయానికి పిల్లలకు టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ రవీందర్, డిపిఎంఓ వాలియా, పిడిఎంఓ నర్మద, ఏఎన్‌ఎం భవిత, అంగన్వాడి టీచర్ మాధవి, ఆశా వర్కర్ మంగమ్మ, సరిత, ఆయా తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విమరణ



బయ్యారం,నవంబర్27,(ప్రభాతవార్త): మండలకేంద్రంలోని జెడ్పిహెచ్‌ఎస్ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు వల్లపు రెడ్డి మంగమ్మ, వేణుగోపాల్‌రెడ్డి దంపతులు పదవీ విరమణ సందర్భంగా బుధవారం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కొలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో దేవెంద్రాచారి, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య సినిమా తొలి వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 27 ప్రభాతవార్త**

ఇండియన్ పీపుల్స్ ఫిలిం ఫ్యాక్టరీ నిర్వహణలో నిర్మిస్తున్న దొడ్డి కొమరయ్య సినిమా తొలి వాల్ పోస్టర్ ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపం దగ్గర ముఖ్య అతిథులుగా విచ్చేసిన అంతే తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, జనగామ జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ బాల్దె మల్లేష్ కురుమ ఇద్దరు కలిసి సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ప్రతి జిల్లా నుండి కేవలం 10,000/ రూపాయల పెట్టుబడి పెట్టే స్తోమత ఉన్న సబ్బండ వర్గాల ప్రజల నుండి 26 మందిని తీసుకొని దాదాపుగా వెయ్యి మందితో ఈ సినిమా నిర్మాణం చేపట్టడం ప్రపంచ సినీ చరిత్రలోనే ఒక సంచలనం అని అన్నారు. బల్దె మల్లేశం కురుమ మాట్లాడుతూ తెలంగాణ వీరుల చరిత్రలు ఇప్పటికైనా బయటికి రావాలని అన్నారు. జనగామ జిల్లాలో 26 మంది సహ నిర్మాతలతో కూడిన రెండవ వాల్ పోస్టర్ త్వరలోనే రిలీజ్ చేస్తున్నందుకు గర్వపడుతున్నాం అని అన్నారు. ఖమ్మం జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ జిల్లా



చైర్మన్ షేక్ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య సినిమా తొలి వాల్ పోస్టర్ ఖమ్మం జిల్లా కేంద్రంలో రిలీజ్ కావడం ఖమ్మం జిల్లాకే గర్వకారణం అని అన్నారు. దొడ్డి కొమురయ్య సినిమా దర్శకుడు ఎం సేనాపతి మాట్లాడుతూ 1968 లో తెలంగాణ తొలి తర ఉద్యమం ఖమ్మంలో ప్రారంభం కావడం ఆ ఉద్యమం కాస్త తెలంగాణ వ్యాప్తంగా రగులుకోవడం ఆ తర్వాత పరిణామాలతో తెలంగాణ ఏర్పడడం మనందరి అదృష్టం అలాంటి ఖమ్మం గడ్డ నుండి దొడ్డి కొమరయ్య సినిమా తొలి వాల్ పోస్టర్ రిలీజ్ కావడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది అని అన్నారు. అనంతరం మహనీయుల ఫోటోలతో ఖమ్మం కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తర్వాత జెడ్పి హాల్లో ఖమ్మం జిల్లా నుండి సబ్బండ వర్గాల నుండి సహా నిర్మాతలుగా చేరిన 26 మందికి దొడ్డి కొమరయ్య సినిమా టీం సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తక్కెళ్ళపల్లి విజయ్ కుమార్ ఫైనాన్స్ మేనేజర్ మోడీ టయోటా సికింద్రాబాద్, మరియు, మహబూబాబాద్ జిల్లా దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణ కమిటీ చైర్మన్ జి సక్రు నాయక్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా చైర్మన్ మొలకలపల్లి లక్ష్మి చౌదరి, ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఖిజరుల్లా, గౌరవ సలహాదారులు రాచ మల్ల ఉమా యాదవ్, వైస్ చైర్మన్ మామిడాల ఝాన్సీ, జిల్లా కన్వీనర్ దామల్ల జయ, ప్రచార కార్యదర్శి ఆకారపు కృష్ణవేణి, జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దపాక విజయ్, గద్దల మరియా కుమారి, షేక్ జమీల్, ఖమ్మం నియోజకవర్గం చైర్మన్ షేక్ యాసిన్, సత్తుపల్లి నియోజకవర్గ చైర్మన్ అల్లాడి రాము, పాలేరు నియోజకవర్గ చైర్మన్ మందాడి సామ్రాజ్యం, మధిర నియోజకవర్గం చైర్మన్ షేక్ ఫక్రుద్దీన్, వైరా నియోజకవర్గ చైర్మన్ షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు



## పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలి

- ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- విద్యబలోపేతం కోసం ఉద్ధీపకములు
- భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్

**మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్27**

ప్రతిరోజు పిల్లలకు ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామం జీపీఎస్ పాఠశాలలో ఐటీడీఏ రూపొందించిన ఉద్ధీపకము ఇంగ్లీషు, గణిత వర్క్‌బుక్కులను ఐటీడీఏ పీవో బి.రాహుల్‌తో కలిసి విద్యార్థులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారుచేసిందని, ఇంగ్లీషుమీడియం ప్రవేశపెట్టి అమలుకు చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యపరంగా విద్యార్థులను బలేపేతం చేయడానికి ఐటీడీఏ పీవో బి.రాహుల్ పట్టుదలతో ఉద్ధీపకములు రూపొందించడం జరిగిందని ఉపాధ్యాయులందరూ క్రమపద్ధతిలో విద్యార్థులకు విద్యాబోధన చేయాలని అన్నారు. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలలో మెరుగైన వసతులను రాష్ట్రప్రభుత్వం కల్పిస్తుందన్నారు. విద్యార్థుల్లో విద్య బలోపేతం కావడానికి ఉద్ధీపకములు ఎంతో ఉపకరిస్తాయని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. జీపీఎస్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు ఇంగ్లీషులో చదవడం రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయడంలో వెనుకబడుతున్నట్లు ఆకస్మిక తనిఖీల్లో గ్రహించడం జరిగిందన్నారు. అందుకే నిష్ణాత్తులైన ఉపాధ్యాయులచే 100రోజుల ప్రణాళిక ద్వారా ఉద్ధీపకములు రూపొందించడం జరిగిందని ఆయన అన్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేరీతిలో వర్క్‌బుక్స్ రూపొందించామని, గణితంలో గణితప్రాథమిక స్థాయి సంఖ్యల నుంచి కూడికలు, గుణకారాలు, తీసివేతలు, బాగాహారాలు వాటికి సంబందించిన అంశాలను బొమ్మల ద్వారా రూపొందించామని, విద్యార్థులకు ఉపాధ్యాయులు శ్రద్ధతో బోధించాలని, విద్యార్థులు వీటిని పూర్తిస్థాయిలో నేర్చుకోవడం ద్వారా ప్రాథమికస్థాయిలోనే ఇంగ్లీషు, గణిత సామర్థ్యాలను నేర్చుకోవడంలో సఫలీకృతమవుతారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గిరిజన సంక్షేమశాఖ జీపీఎస్ పాఠశాలల్లో 5598మంది చదువుతున్నారని, విద్యార్థుల్లో విద్యావెలుగు నింపేందుకు ఈ ఉద్ధీపకములు రూపొందించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ మనెమ్మ, ఏటీడీవో అశోక్‌కుమార్, ఎంఈవో స్వర్ణజ్యోతి, ఎస్ఈఆర్పీ గాంధీ, తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, హెచ్ఎం ముత్తయ్య, కార్యదర్శి దుర్గాభవానీ తదితరులు పాల్గొన్నారు.



## దీక్షాదివస్‌ను విజయవంతం చేయాలి

- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా

**మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్27**

ఈ నెల 29న జిల్లా కేంద్రంలో చేపట్టనున్న దీక్షాదివస్ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ శ్రేణులు భారీసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో ఈ నెల 29న దీక్షాదివస్ నిర్వహించనున్నట్లు ప్రతిమండలం నుంచి బీఆర్ఎస్‌పార్టీ శ్రేణులు, ప్రజలు వేలాదిగా తరలిరావాలన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం ఉద్యమనేత కేసీఆర్ చేపట్టిన దీక్షతోనే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. దీన్ని పురస్కరించుకొని దీక్షాదివస్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గం నుంచి 500మందికి తగ్గకుండా దీక్షాదివస్‌కు తరలిరావాలన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం నుంచి వెయ్యిమందికి తగ్గకుండా హాజరుకావాలని కోరారు. మాజీ ఎమ్మెల్యేలు సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ప్రతిమండలంలో బీఆర్ఎస్‌పార్టీ మండల, పట్టణ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ వార్డుసభ్యులు, సహకారసంఘాల అధ్యక్షులు, డైరెక్టర్లు, ఉద్యమకారులు, టీబీజీకేఎస్ నాయకులు, పార్టీ నుబంధసంఘాల నాయకులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇన్‌చార్జిగా ఎంపీ వద్దిరాజు రవిచంద్రతో పాటు కేంద్రపార్టీ నుంచి సీనియర్ నాయకులు హాజరవుతారని ఆయన తెలిపారు.

## డిసెంబరు 1 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా పాలన



### మున్సిపల్ కమిషనర్

**ఖమ్మం కార్పోరేషన్ నవంబర్ 27 ప్రభాతవార్త**

డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజా పాలన విజయోత్సవాలను జరుపుకోవడం జరుగు తుందని కమిషనర్ అభిషేక అగస్త్య అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం శానిటేషన్ ఇన్స్పెక్టర్లతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.... వేస్టేజ్ ఉన్న ప్రదేశాలను గుర్తించి,, తొలగించినటువంటి ప్రదేశంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని అన్నారు 60 డివిజన్లో రోడ్ల వెంబడి ఉన్న సిఎండి వేస్ట్ ని గుర్తించి తొలగించేలా చర్యలు చేపట్టాలని, మనుషుల ద్వారా శుభ్రం చేయడం కానీ వాటిని జెసిబి లు ఉపయోగించి తొలగించాలని అన్నారు ప్రతి వీధి ని శుభ్రం చేసేలా శానిటేషన్ ప్లాన్ ఏర్పాటు చేసుకొని స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ఏర్పాటు చేసి డేబ్రిస్ క్లీన్ చేసిన తర్వాత ఉన్న ప్రదేశాన్ని శుభ్రపరచడం స్ట్రీట్ క్లీనింగ్ డిప్రెసె క్లీనింగ్ ,బుష్ క్లీనింగ్ చేయాలని అన్నారు డీసల్టింగ్ ఆఫ్ డ్రైన్స్ ఎక్కడైనా కాలువలలో నీరు పోకుండా ఆగిన కాలువలను శుభ్రం చేసేలా చర్యలు చేపట్టాలని మాన్ పవర్ ద్వారా శుభ్రం కానటువంటి కాలువలను జెసిబి ఉపయోగించి శుభ్రపరిచేలా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో సానిటరీ వర్కర్స్, స్వచ్ఛభారత్ టీం , సానిటరీ జవాన్స్, సానిటరీ ఇన్స్పెక్టర్స్ ,సానిటరీ సూపర్వైజర్స్, పాల్గొనాలని అన్నారు కాలువలు శుభ్రం చేసే ప్రతి సానిటరీ వర్కర్స్ అందరూ గం బూట్స్ ధరించాలని లేనివారందరికీ బూట్లు ఇవ్వాలని కాలువలు తీయటానికి పారలు ఇవ్వాలని రోడ్ల వెంబడి పిచ్చి మొక్కలను శుభ్రం చేయడానికి గొడ్డళ్లు కొడవళ్ళు ఉన్నాయా లేవా అని చూసుకొని డివిజన్ వారీగా గొడ్డళ్లు కొడవళ్ళు ఏర్పాటు చేయాలని సానిటరీ సూపర్వైజర్ గారిని ఆదేశించడం జరిగినది ప్రతి ఒక్క సానిటరీ వర్కర్ డివిజన్లో పనికి వెళ్లేటప్పుడు కచ్చితంగా కాళ్ళకి బూట్లు చేతులకి గ్లౌజెస్ యూనిఫామ్ తప్పనిసరిగా ధరించాలని కాలువలు తీసే ప్రతి ఒక్కళ్ళు గంబూట్లు ధరించి బ్లౌజ్ ధరించి పారాలతో శుభ్రం చేయాలని ఇవన్నీ చూడవలసిన బాధ్యత సానిటరీ ఇన్స్పెక్టర్లకి ఉన్నందున ప్రతి ఒక్కళ్ళు తప్పనిసరిగా ఇవి ఉండేలా చూడాలని కమిషనర్ గారు సానిటరీ సూపర్వైజర్ సెంటర్ ఇన్స్పెక్టర్లని ఆదేశించడం జరిగింది

## బ్యాంకు మేనేజర్లు అప్రమత్తంగా ఉండాలి

- మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్

**మణుగూరు, ప్రభాతవార్త,నవంబర్27**



ప్రతి బ్యాంకు వద్ద సీసీ కెమెరాలు, సెక్యూరిటీ సిస్టమ్ అలారం ఏర్పాటుచేసుకోని జాగ్రత్తగా ఉండాలని మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్ అన్నారు. ఆయన బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మణుగూరు మండలంలోని బ్యాంకు మేనేజర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇటీవల రాయపర్తిలో జరిగిన బ్యాంకు దోపిడీ మరొక ప్రాంతంలో జరగకుండా బ్యాంకు మేనేజర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సై మేడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి



*గూడూరు, నవంబర్ 27, ప్రభాతవార్త*

ఆదివాసీ గ్రామాల అభివృద్ధి సక్రమంగా జరగాలంటే ఆదివాసీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ (ఎఎస్‌పి) రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ధనసరి రాజేష్ అన్నారు. మండలంలోని మచ్చర్ల శివారు వట్టివాగు సమ్మక్క జాతర ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండలశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదవ షెడ్యూలులోని భూభాగంలో ఏజెన్సీ చట్టాలు అమలు జరగలేదంటే దానికి కారణం వాటిని అమలు చేయాల్సిన అధికారుల నిర్లక్ష్యమే కారణంగా చెప్పవచ్చన్నారు. ఆదివాసీ చట్టాలను కాపాడే దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు తమవంతు కృషి చేయాలన్నారు. ఏజెన్సీలో ఆదివాసీ చట్టాలను కాపాడుకోవడానికి కొమురంభీం ఆశయాలతో ఆదివాసీలు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు తాటి సుధాకర్, కార్యదర్శి పూనెం జనార్ధన్, దారం సాంబరాజ్, పెనక నాగయ్య, తాటి ప్రవీణ్, ఈక అశోక్, సిద్దబోయిన ఉపేందర్, కోరం రమేష్ పాల్గొన్నారు.

# ఏకలవ్య భవన నిర్మాణస్థల వివాదం పరిష్కరించాలి

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్

*గూడూరు, నవంబర్ 27, ప్రభాతవార్త*

గూడూరులోని చంద్రుగూడెం ప్రాంతంలో ఏకలవ్య గురుకుల పాఠశాల భవన నిర్మాణ స్థల వివాదాన్ని పరిష్కరించి భవన నిర్మాణ పనులు పూర్తి చేసేలా చూడాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మెరెడ్డి సురేందర్ విజ్ఞప్తి చేసారు. ఆయన బుధవారం గూడూరులో మాట్లాడుతూ భవన నిర్మాణ స్థల వివాదాన్ని పరిష్కరించే దిశగా జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు చొరవ చూపాలన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న ఏకలవ్య గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులు నేటి వరకు కూడా ప్రారంభించలేదన్నారు. ఈ గురుకుల పాఠశాల నిర్మాణం కొరకు కేంద్ర ప్రభుత్వం రూ.32.25 కోట్ల నిధులు మంజూరు చేసిందని, భవన నిర్మాణ స్థల వివాదంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయని అన్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారులు పూర్తి స్థాయిలో పట్టించుకోకపోవడం వల్ల అటు భూ వివాదంతో రైతులు, ఇటు భవిశ్యత్తు కోసం విద్యార్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. వాస్తవానికి ఏకలవ్య భవన సముదాయ నిర్మాణ పనులు ఈ సంవత్సరం జనవరి మాసంలో ప్రారంభించారని ఇప్పటి వరకు అది పునాదుల స్థాయిలోనే నిలిచిపోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సంబంధిత



రైతులతో మాట్లాడి స్థల వివాదాన్ని పరిష్కరించాలని, నిలిచిపోయిన భవన నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. గూడూరులో భవన సముదాయం లేని కారణంగా ఏకలవ్య పాఠశాలను వేరే ప్రాంతంలోని ఓ ప్రైవేటు భవనంలో నిర్వహిస్తుండడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికైనా గూడూరులో ఏకలవ్య పాఠశాల భవన నిర్మాణం పూర్తి చేసే దిశగా చర్యలు చేపట్టాలని లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

# కజీబీవీ, సర్వ శిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలి

*కొత్తగూడ నవంబర్ 27 ప్రభాతవార్త*

మండలంలోని పోలవరం గ్రామంలో వున్న కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ), అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం (మినిమం టైమ్ స్కేల్) అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి మల్కం వీరస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో కేజీబీవీ పోలారం లో నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిరసన చేశారు.ఈ సందర్భంగా మల్కం వీరస్వామి మాట్లాడుతూ ఉద్యోగులకు చాలీచాలని జీతాలతో జీవితాలు గడుపడం రోజు రోజుకు భారమవుతుందని, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అందుకుంటున్నాయని, పని భారం ఎక్కువ అవుతున్నా జీతాలు పెరుగటం లేదని ఉపాధ్యాయులు ఉద్యోగులు వాపోతున్నారన్నారు. టిఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త దశలవారీ పోరాటం చేపడుతామని, ఏళ్ల తరబడి తక్కువ వేతనంతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందని, ఉపాధ్యాయులు శ్రమదోపిడికి గురవుతున్నారని, వెంటనే ప్రభుత్వం స్పందించి కనీస వేతన ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు . సమావేశంలో వట్టం సాయిలు, కేజీబీవీ ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్ లలిత కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

*కొత్తగూడ నవంబర్ 27 ప్రభాతవార్త :*

ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు శుద్ధి చేసిన ధాన్యం కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ అన్నారు.బుధవారం మండలం లోని పోగుల్లపల్లి, ఓటాయి, రేన్యాతండ, సాయిరెడ్డిపల్లి, గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగాకుండా కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు శుద్ధి చేసిన ధాన్యం మ్యాచ్యూర్ వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. అక్కడ పనిచేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ లతో ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం, రైతుల వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. కొనుగోలు విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మేర తేమ, తాలు,చెత్త లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకురావాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకొని మద్దతు ధర పొందాలని కోరారు. ధాన్యం కొనుగోలు పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. అనంతరం కొత్తగూడ మండలంలోని సాయి రెడ్డి పల్లి, ఆశ్రమ పాఠశాల,కస్తూరిభా గాంది బాలికా విద్యాలయాలను తనిఖీ చేసి భోధనా తరగాతులను, డైనింగ్ హాలును, కిచెన్ షెడ్, టాయిలెట్ లను పరిశీలించి చుట్టూ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. విద్యార్థుల యొక్క నైపుణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తాసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డి టి దబ్ల్యూఓ ప్రభాకర్, జీసిసి మేనేజర్ దేవా, ఎంఈఓ గుమ్మడి లక్ష్మీనారాయణ, తదితరులు ఉన్నారు.






# ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో అభివృద్ధి పనులు

## పిఆర్ డిఇఇ రాంబాబు

*గూడూరు, నవంబర్ 27, ప్రభాతవార్త*

గూడూరు పంచాయత్‌రాజ్ సబ్‌డివిజన్ పరిధిలోని గూడూరు, కేసముద్రం, ఇనుగుర్తి మండలాల్లో ఎన్ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రభుత్వం మంజూరు చేసిందని డిఇఇ రాంబాబు తెలిపారు. ఈమేరకు బుధవారం సదరు వివరాలను ప్రభాతవార్తకు తెలిపారు. ఈ రెండు మండలాల్లో రూ.1.44 కోట్ల అంచనా వ్యయంతో గ్రామపంచాయతి, అంగన్‌వాడీ భవనాలు, వివిధ గ్రామాల్లో సిసి రోడ్డు పనులు మంజూరైనట్లు తెలిపారు. రెండు మండలాల్లో ఆయా నిర్మాణల పనులకు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ చేతుల మీదుగా భూమిపూజలు కూడా చేయడం జరిగిందన్నారు. గూడూరు మండలంలోని గూడూరులో గ్రామపంచాయతి భవన నిర్మాణానికి రూ.20 లక్షలు, లైన్‌తండాలో అంగన్వాడీ భవన నిర్మాణానికి రూ.12 లక్షలు, అదే విధంగా మండలంలోని గుండెంగ, గాజులగట్టు, అయోధ్యాపురం, భూపతిపేట, సీతానాగారం, మర్రిమిట్ట, మచ్చర్ల, మట్టెవాడ, బొల్లెపెల్లి, ఏపూరు, లక్ష్మీపురం, ఎర్రకుంటతండా గ్రామాల్లో రూ.60 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణాలు మంజూరయ్యాయన్నారు. ఇదిలా ఉండగా కేసముద్రం మండలంలోని పెనుగొండ గ్రామంలో పంచాయతి భవన నిర్మాణానికి రూ.20 లక్షలు, విలేజ్ కేసముద్రంలో అంగన్వాడీ భవన నిర్మాణానికి రూ.12 లక్షలు మంజూరయ్యాయని, మండలంలోని విలేజ్ కేసముద్రం, సప్పిడిగుట్టతండా, అమీనాపురం, అన్నారం, పెనుగొండ, లాలుతండా, తాళ్లపూసపల్లి, భూక్యారాంతండా, రంగాపురం, కల్వల గ్రామాలతో పాటు మండల కేంద్రమైన ఇనుగుర్తి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాలకు రూ.60 లక్షలు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని, త్వరలో అగ్రిమెంట్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించడం జరుగుతుందని డిఇఇ తెలిపారు.

# ఆదివాసీ సంక్షేమ పరిషత్ నూతన కార్యవర్గం

*గూడూరు, నవంబర్ 27, ప్రభాతవార్త*

ఆదివాసీ సంక్షేమ పరిషత్ గూడూరు మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నికలను బుధవారం నిర్వహించినట్లు ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాటి సుధాకర్ తెలిపారు. నూతన కమిటీలో అధ్యక్షుడిగా దారం నరేష్, ప్రధాన కార్యదర్శిగా సోలం ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా వాసం భద్రయ్య, ధనసరి సారయ్య, పెనక వెంకటేష్, కార్యదర్శులుగా తుర్స సుధాకర్, బంగారి సుదర్శన్, వట్టం నవీన్, ఈసం యాకయ్య, కార్యవర్గ సభ్యులుగా ఈసం సుధాకర్, ఈసం వీరన్న, కొట్టెం రాజేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

# కేజీవిబి సర్వశిక్ష ఉద్యోగులకు టైం స్కేల్ ఇవ్వాలి గంగారం

*గంగారం నవంబర్27ప్రభాతవా ర్త*

గంగారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం ఉపాధ్యాయులు వర్కర్స్ నల్ల బ్యాడ్జీలు ప్లేకార్డుల తో మినిమం టైం స్కేల్ అమలు చేయాలని కేజీవిబి లో నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీ చాలని జీతాలతో జీవితాన్ని గడపడం భారమవుతుందని పనిభారం ఎక్కువ అవుతున్న జీతాలు పెరగడం లేదని శ్రమ దోపిడీకి గురి అవుతున్నామని వెంటనే ప్రభుత్వం స్పందించి కనీస వేతనం ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ ఓ వంకసుజాత, ఉపాధ్యాయులు, పద్మ, సంజీవరని, సవిత, వసంత, సంధ్యారాణి, కల్పన, సుకన్య, కృష్ణకుమారి, దేవి వర్కర్లు, కోమల రజిత సౌజన్య, తదితరులు పాల్గొన్నారు



## మాతాశిశు ఆరోగ్యకేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

### వైద్యులు-సిబ్బంది సమయపాలన పాటించాలి.. కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : మాతా శిశు ఆరోగ్యకేంద్రం ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. బుధవారం జిల్లాలోని చంపక్‌హిల్స్ వద్దగల మాతా శిశు ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఆస్పత్రిలోని ఓపీ బ్లాక్‌ను పరిశీలించి ఓపీ సేవలను మరింతగా పెంచాలని తెలిపారు. ఓపీ, స్కానింగ్ వివరాల రిజిష్టర్లను తనిఖీచేసి గర్భిణీలను పరీక్షించాక ఆ వివరాలను అబ్జర్వేషన్ రిజిష్టర్లలో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఆస్పత్రిలో అన్ని రిజిష్టర్లను సరైన విధంగా నిర్వహించాలని, సరైన టెస్టులు, చికిత్స, మందులు సమయానికి అనుగుణంగా ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా ఆస్పత్రి వైద్యులు, నర్సులు, సిబ్బంది సమయపాలనను తప్పనిసరిగా పాటించాలన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని, ఆస్పత్రుల్లో సరిపడా అన్ని వసతులు, వైద్యపరికరాలు, ఔషధ నిల్వలు ఉండేలా సరిచూసుకోవాలన్నారు. అలాగే ప్రసూతి వార్డును, నవజాత శిశు కేంద్రాన్ని, పిల్లల వార్డులను సందర్శించి సంబంధించిన వివరాలపై ఆరాతీశారు. అదేవిధంగా ప్రసూతి వార్డులో డెలివరీ అయిన పేషెంట్‌లను ఆస్పత్రిలో అందిస్తున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్యాంటిన్‌ను తనిఖీచేసి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నాణ్యమైన, శుచికరమైన భోజనం అందించాలని నిర్వాహకులకు తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ మధుసూదన్, సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.





## నేటి నుంచి ప్రజాపాలన విజయోత్సవాలు

### వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ప్రభాతవార్త, పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :





రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవ కార్యక్ర మాలు ఈ నెల 28, డిసెంబర్ 2 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. వరంగల్ నగరంలోని కాకతీయ మెడికల్ కళాశాల (కె ఎం సి) లోని ఎన్ ఆర్ ఐ మిలినియం హాల్ లో నేడు (28 తేదీన గురువారం) మధ్యాహ్నం 3.00 గంటలకు అంతడుపుల నాగరాజు బృందం కళాకారులచే ప్రజా ప్రభుత్వం పిలిచింది సాంస్కృతి కకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా డిసెంబర్ 2వ తేదీ నజయ జయహే ప్రజాపాలన పేరుతో అలేఖ్య కళాబృందాలచే కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాలు, సాధించిన విజయా లను వివిధ కళారూపాల్లో ప్రదర్శిస్తారని వివరించారు. అధిక సంఖ్యలో నగరప్రజలు హాజరుకావాలని కలెక్టర్ కోరారు.

## పోచమ్మ తల్లికి బోనం సమర్పించిన మంత్రి కొండా సురేఖ



ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్:



అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ.. భర్త మురళీధర్ రావు తో కలిసి బుధవారం సాయంత్రం తన స్వగ్రామమైన వంచనగిరిలో పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డప్పు దరువుల మధ్య గ్రామ ప్రజలతో కలసి వచ్చి అమ్మవారికి తన స్వహస్తాలతో బోనాన్ని సమర్పించారు.

## ప్రజాపాలన ప్రజా విజయోత్సవాకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### ప్రజా ప్రభుత్వం పిలిచింది పేరుతో అంతడుపుల నాగరాజు కళా బృందంచే ప్రత్యేక కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ములుగు, ప్రభాతవార్త: జిల్లా కేంద్రం లోని డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్లో నవంబర్ 29 న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ తన ఛాంబర్ లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణపై అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 29న రాష్ట్రం నుంచి ప్రజా ప్రభుత్వం పిలిచింది పేరుతో అంతడుపుల నాగరాజు సారథ్యంలో ములుగు జిల్లా కు విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ కళా ప్రదర్శనలు చేయడం జరుగుతుందని అన్నారు.29 న జిల్లా కేంద్రం లోనీ డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు మధ్యాహ్నం 3.00 గంటల నుండి ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని అన్ని ఏర్పాట్లు పకడ్బందీ గా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, ఎం అండ్ హెచ్ ఓ ఎన్. గోపాల్ రావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రకాష్, డి హెచ్ డబ్ల్యు ఓ శిరీష, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తుల రవి, డి పి ఆర్ ఓ రఫీక్, ములుగు ఎమ్మార్వో విజయభాస్కర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఉపాధి హామీ పథకం..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున ఉపాధి హామీ పథకం పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఉపాధిహామీ పథకం పనులు చేపట్టే అంశంపై ఎంపిడిఓలు, ఎంపిఓలు, ఏపీఓ, టిఏ, ఈసి లతో సమాక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న మూడు నెలలు ఉపాధిహామీ పథకం పనులు చేపట్టడ చాలా కీలకమని తెలిపారు. వేతన రేటు పెంచేందుకు కార్యచరణ ప్రణాళికలు తయారు చేయాలన్నారు. పనులను సద్వినియోగం చేసుకొని గ్రామాల్లో అవసరమైన మౌళిక సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రణాళికాబద్దంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకం వేతన రేటు మన జల్లాలో ప్రస్తుత 198 రూపాయలు ఉందని 250కి పైగా పెంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లేబర్ మొబలైజేషన్ బాగా జరగాలని సూచించారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం 23,38,117 పని రోజులు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 18,32,324 రోజుల పని రోజులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఇందుకు గాను వేతనాల క్రింద 3629.43 లక్షలు, మెటీరియల్ కాంపోనెంట్ క్రింద 2472.76 లక్షలు చెల్లింపులు చేసినట్లు ఆయన తెలిపారు.

### గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు పోలింగ్ కేంద్రాలు గుర్తించాలి..

గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలన గుర్తించి సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మాత్రమే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉందని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణలో ఎంపిడిఓలు సహాయ ఎన్నికల అథారిటీగా వ్యవహరిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రజాపాలన-ప్రజా విజయోత్సవ వేడుకలు సందర్భంగా డిసెంబర్ మొదటి తేది నుండి 9వ తేది వరకు ప్రభుత్వ కార్యాలయాలను అందంగా విద్యుద్దీపాలతో అలంకరించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ వెలుగు..జిలుగులతో ముస్తాబు చేయాలని పేర్కొన్నారు. డేటా ఎంట్రీ మల్హర్‌లో 18 శాతం మాత్రమే పూర్తి చేసారని వేగం పెంచాలని తెలిపారు. ఆపరేటర్లు కూడా 64 మంది ఉన్నారని, గ్రామీణ ప్రాంతాల్లో డేటా నమోదులో వేగం పెంచాలని ఆదేశించారు. 21 శాతం కాటారం ఉందని తెలిపారు. మున్సిపాలిటిలో 118 మంది డేటా నమోదు చేసున్నారని అవసరమైతే ఆ సిబ్బందిని ఉపయోగించుకోవాలని తెలిపారు. కలెక్టరేట్, మున్సిపల్, ఐటిఐ, ఐటి సొల్యూషన్లలో డేటా ఎంట్రీ చేసేందుకు కంప్యూటర్లు అందుబాటులో ఉన్నాయని ఈడీఎంను సంప్రదించి నమోదులు చేసే విధంగా చరయలు తీసుకోవాలని ఆదేశించారు. డేటా ఫారాలు బయటకు పంపోద్దని, చాలా ముఖ్యమైన ఫారాలని కేంద్రంలోనే ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. బయటికి వెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, డిపిఒ నారాయణ రావు, అన్ని మండలాల ఎంపిడివోలు, ఎంపీవోలు, ఏపీఓలు, టీఏలు, ఈసిలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదవాలి

### వందశాతం ఫలితాలు సాధించే విధంగా కృషిచేయాలి

### జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా

జనగామ టౌన్, నవంబరు 27 ప్రభాతవార్త : పదవ తరగతి విద్యార్థులు టెన్ జీపీఏ సాధించే విధంగా పట్టుదలతో చదవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. బుధవారం జనగామ మండలం చౌడారం గ్రామపంచాయతీలోని కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి పర్యవేక్షించారు. ఈసందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ విద్యార్థులతో మాట్లాడారు. భోజనం ఎలా ఉంది.. మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో మౌళిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదవ తరగతి క్లాస్‌రూమ్‌కు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ఈసందర్భంగా ఏబీసీ కేటగిరి ప్రకారంగా ఉన్న విద్యార్థుల వివరాలను టీచర్లను అడిగి తెలుసుకున్నారు. అభ్యాస దీపికను అనుసరిస్తున్నారా..? ప్రతీరోజు ఉదయం ఎన్ని గంటలకు లేస్తున్నారు..? మీ దినచర్య ఏమిటి? ఎంతమంది టెన్ జీపీఏ సాధిస్తారు అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సిలబస్‌ను సకాలంలో పూర్తిచేయాలని, ప్రత్యేక తరగతులను నిర్వహించాలని, పదవ తరగతిలో ఈసారి వందశాతం ఫలితాలు సాధించే విధంగా కృషిచేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా టెన్‌జీపీఏ సాధించే విధంగా పట్టుదలతో చదవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట జీసీడీవో గౌసియాబేగం, తహసీల్దార్ వెంకన్న, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ డి.రాణి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

